Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 24-6-42 * No. 85

315395

ఈజిప్టు సరిహద్దువద్ద జర్మను సేనలు

కావుజ్జోనుండి సిడిఓమారువరకు కేంద్రీకరింపబడుచున్నవి

లిబియా - ఈజిప్టు సరిహద్దుగీతమీద రోమెలు సేనాని తన జర్మను సేనలను కావుజ్జోనుండి సిడిఓమారువరకు గల ప్రదేశములో కేంద్రీకరించు చున్నట్లు రాయిటరు విలేఖరి వృత్తాంతమువల్ల తెలియుచున్నది.

ప్రధాన జర్మనుసేనను కావుజ్జోవద్దను, కొన్ని సైనికదళములను సిడిఓమారు వద్దను రోమెలు చేర్చుచున్నాడు.

టోబ్రూకునుండి గొప్ప జర్మనుటాంకు దళములు బయలుదేరి గాంబటుదాటి యీ సరిహద్దువంకకు వచ్చుచున్నట్లు తెలిసినది గాంబటు, సరిహద్దుకు 20 మైళ్లదూరం మాత్రమే.

లండను, జూన్ 23 —

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో ఇంకను ఇట్లుకలదు —

"టోబ్రూకు పతనానంతరము యుద్ధము మాటుమణిగినదికాని ఈ స్థితి ఎంతోకాలము ఉండజాలదు ఈజిప్టు సరిహద్దువద్ద యుద్ధ సన్నాహములు సాగుచున్నవి ఇచ్చటజర్మనులు తమ సేనలను చేర్చుట పూర్తికాగానే దాడులు ప్రారంభింతురు. మాకెంతబలమున్నదో పరిశీలించు నుద్దేశ్యముతో కొలదిమంది జర్మనుసైనికులు నిన్నరాత్రి కొద్దిగాయుద్ధము చేసి చూసిరి."

జర్మనులు లిబియా-ఈజిప్టు సరిహద్దుదాటి ఈజిప్టులో ప్రవేశించు ప్రయత్నిమొనరించుటకు ఎక్కువ ఆలస్యము చెయ్యరని లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారు లభిప్రాయపడుచున్నారు

కైరో, జూన్ 23 —

బ్రిటిషుప్రకటన —

"ట్రిగ్-కావుజ్జో ప్రదేశములో కొలది బ్రిటిషుసైనికదళములు చాలా చురుకుగా పనిచేసెను ఇంతవరకు ఈజిప్టు సరిహద్దువద్ద శత్రుసంరంభము చాలా తక్కువగా నున్నది."

బ్రిటిషు సన్నాహములు

సోలుం కొండప్రదేశము దగ్గరనుండి ఈజిప్టు సరిహద్దుగీతమీద కొంతదూరము వరకు బ్రిటిషు భారతీయ సైనికదళములు విశ్రాంతిలేకుండ అహోరాత్రములు పని చేయుచు శత్రువురోగమనమును ఎదుర్కొనుటకై రక్షణలను బలపరచుకొనుచున్నవి

దక్షిణాఫ్రికా సైన్యమునకు నష్టము

టోబ్రూకులో చాలా దక్షిణాఫ్రికాసేన జర్మనులకు చిక్కెను. ఇక్కడ మొట్టమొదట నున్నది దక్షిణాఫ్రికాసేనలే. తరువాత బ్రిటిషు భారతీయ సైనికదళములు వచ్చి చేరెను. కొంత దక్షిణాఫ్రికాసేన గబాలాకు సమీపమట నుండెను

బార్డియా లోనున్న ఆయుధశాలను బ్రిటిషువారు. తమ వెడలిపోకముందు పూర్తిగా నాశనముచేసిరి కాని టోబ్రూకువైన జర్మనులు ఆకస్మికముగా దాడివెడలుటవల్ల అచ్చటియుద్ధసామగ్రి తీసికొనిపోవుటకు బ్రిటిషువారికి వ్యవధి చిక్కలేదు.

ఆస్ట్రేలియా సైనికమంత్రి హెచ్చరిక

మెల్బోర్న్, లండను 23.—

ఆస్ట్రేలియా సైనికమంత్రి ఫోర్డ్ గారు టోబ్రూకు పతనమునుగురించి యిట్లు చెప్పిరి - "ఈ అపజయము సామాన్యమైనదని భావించుట పొరపాటు. టోబ్రూకు, పటకారులో ఒక మెసవంటది రెండవమొన సెబాస్టపూలు

నావలు వెడలిపోయినవి

అలెగ్జాండ్రియా, జూను 23:—

టోబ్రూకులో కొలది బ్రిటిషు యుద్ధనావలును ఒక చిన్న నావయు ఉండెను. నౌకాదళసైనికులను ఎక్కించుకొని అవి అలెగ్జాండ్రియా చేరినవి. టాంకులను జీర వేయుచిన్న పడవలుగూడా ఈ నావలలో గలవు.

హోంవైనాన్సు శాఖలు

భారతసభ్యుల అధీనం చేయుట

ఇండియా ప్రభుత్వానికి వైట్‌హాలుకు తగాదా

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 23 —

నైస్రాయి కౌన్సిలుకు కొత్తనియామకములను ప్రకటించే తేదీ విషయమై అధికారకిత్యా యింకా ఎట్టి సమాచారము తెలియలేదు. అయితే అట్టి ప్రకటన యీ నెలాఖరుకంటె ఎక్కువరోజులు ఆలస్యంచేయబిల్లేదనిమాత్రం ఎంచబడుచున్నది. హోము పైనాన్సుశాఖల అధికారమును భారతీయ అనధికారులపరమొనర్చే విషయమై తగాదా యుండుట యీ ఆలస్యానికి కారణమని తోచుచున్నది ఈ శాఖలకు భారతీయులను నియమించి తమ సద్భావమును వెంటనే ప్రకటించాలని క్రిప్సుగారికి ఆతురతఉన్నట్లు కనబడుచున్నది కాని దీనికి బలమైన ప్రతిఘటన యుంటున్నది. హోము, ఆర్థికశాఖలు భారతీయులకు ఒప్పగించే యెడల సర్వోపత్తం వారు చాలామంది ప్రభుత్వాన్ని బలపరచుట జరుగునని యీ మార్పు ఆశించేవారు వాదించుచున్నారు.

నైస్రాయిసంఘమును పూర్తిగా భారతీయులమయముగా నొనర్చు కోరికను ఇండియా ఆఫీసు అధికారులు ఒప్పుకొంటారనేసూచన యింతవరకు లేదు.

కేంద్ర విద్యా సంఘసభ

సర్ మీర్జా ఇస్మేలు, శ్రీ ఎ. యల్. మెహతాగార్లు కేంద్రవిద్యా సంఘమున సభ్యులు సర్ అక్బరు హైదరీ క్లోగార్లబదులు నామినేటు చేయబడెదరని తెలుస్తున్నది.

ఉప్పులేకుండా బాధపడుచున్న బెంగాలు బీహారు ప్రాంతాలకు ఆ సరకు కరాచి నుండి రవాణా చేయటానికి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుచున్నవి.

అమెరికానుండి రైల్వే నిపుణులు

గ్రేడీ రాయబారం సఫార్యులఫలితముగ అమెరికానుండి ఇండియాకు త్వరలో ఒక అమెరికను రైల్వే నిపుణుడు వస్తాడని తెలుస్తున్నది. ఈ దేశంలో రైలు వాగెన్ల స్థితిని పరిశీలించి యిప్పుడు ఉండే బండ్లను ఎంతవరకు ఎక్కువగా వాడుకొనేందుకు సాధ్యపడునో వారు తెలుప వస్తారు.

విశ్వాసరాహిత్య తీర్మానం

కామన్సుసభలో ప్రతిపాదింపబడవచ్చును

యుద్ధనిర్వహణం విషయమై సభ్యుల అసంతృప్తి

లండను, జూన్ 23—

వార్లమెంటులో లిబియా విషయమై రెండు రోజుల పర్యంతము కొప్ప చర్చ గరుపబడు పూర్వము ప్రభుత్వమువారు యుద్ధమును నిర్వహించుచున్న పద్ధతులయెడల నసమ్మతి తెలుపు మ్రప్రభుత్వప్రతిపక్షులు విశ్వాస రాహిత్య తీర్మానము ప్రతిపాదింపవచ్చును ఈ విషయమింకను నిశ్చయము కాలేదు. ప్రభుత్వ విమర్శకులు విశ్వాస రాహిత్య తీర్మానమును ప్రతిపాదింపగోరుచో ప్రభుత్వమువారు విశ్వాస తీర్మానముతో దానిని నెదుర్కొనెదరు.

ప్రభుత్వ ప్రతిపక్షులలో ముఖ్యులు ఇది వరకు యుద్ధ మంత్రివర్గములో సభ్యుడుగనుండిన ఆర్థర్ గ్రీన్‌వుడ్, ఇది వరకు యుద్ధశాఖ కార్యదర్శిగానుండిన హోర్ బెలీషా, లంటర్ టన్ ప్రభువు, సర్ జాన్ వార్డులాయిన్లు మున్నగువారు

లిబియా యుద్ధము సంతృప్తికరముగా జరుగుచున్నదని కైరో నుండి వచ్చినవార్తల విషయమై పార్లమెంటులో ఆట్లీగారిని అడ్డు ప్రశ్నలు వేసిరి ఈ వార్తలు ఆదివారము నాడు పత్రికలలో ప్రచురింపబడెను ప్రభుత్వాభిప్రాయ మదికాదనియు, పత్రికలు ప్రచురించినదానికి ప్రభుత్వమువారు బాధ్యులు కాజాలరనియు ఆట్లీగారు బదులు చెప్పిరి.

సభ్యుల వైఖరి

లండన్, జూన్ 23—

యుద్ధ నిర్వహణ విధానము నాక్షేపించుము, కామన్సుసభలో నేడనేక ప్రశ్నలు దేసి త్వరలో చర్చ కవకాశమొసంగుటకు ఆట్లీగారును, సర్ స్టాఫర్డు క్రిప్సుగారును వాగ్దానమొనర్చిరి.

ముందు జరుగబోవు సమావేశములలో చర్చ జరుగుననియు, వెనుక వెంనీలిమొదలగార్చుండు సభ్యులు మాట్లాడు నవకాశముసంగుటకై రెండురోజులు, అవసరమైనచో యింకా యెక్కువకాలము చర్చకు ప్రత్యేకించుటకు ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారనియు సర్ స్టాఫర్డుగారు చెప్పిరి.

బొగ్గుగనుల పనివారి వేతనాల హెచ్చింపు

పనివారల ఆమోదం

లండన్, జూను 23:—

గ్రీన్సుప్రభువు విచారణసంఘం సిఫార్సు చేసిన హెచ్చు వేతనాల పరిమాణమును లండనులో యీ వారమే మూడుగంటలసేపు జరిగిన బ్రిటిషు గనుల పనివారల ప్రతినిధులు సమావేశించి ఏకగ్రీవముగా ఆమోదించిరి.

గొరిల్లాలు



గొరిల్లాయుద్ధం జరుప శిక్షణ పొందుచున్న బ్రిటను యువకులు

లిబియా యుద్ధము-ఆట్లీ సమీక్ష

యుద్ధక్రమంగురించి ఆకిన్‌లెక్ సేనాని నివేదిక

కామన్సుసభలో చర్చ వివరాలు

లండను, జూను 23:—

ప్రధాని చర్చిలు దేశములో లేని కారణమున, నేడు కామన్సుసభలో ఉపప్రధాని యగు క్లెమెంటుఆట్లీగారు లిబియాపరివర్తనలను గూర్చియు, ముఖ్యముగా టోబ్రూక్ పతనము గూర్చియు సింహావలోకనము గావించిరి. మొదట ఆయన జనరల్ ఆచిన్‌లెక్ గారి ప్రథమ నివేదికలోని విషయములను సభ్యులకు తెలిపెను ఈ నివేదికలో జూన్ 1 వ తేదీవరకు జరిగిన సంఘటనలు కలవు. జనరలు రోమెలు మొదట వేసుకొన్న ప్లాను సంపూర్ణముగా విఫలమయ్యెనని నివేదికలో కలదు. 'మన సైనికులు నిరుపమాన ధైర్యసాహసములతో బోరిశను యుద్ధమునకు ప్రతికూలముగా పరిణమించె'నని జనరల్ ఆచిన్‌లెక్ గారు చెప్పినదానిని ఆట్లీగారంగీకరించిరి.

తరువాత జనరల్ ఆచిన్‌లెక్కు గారు పంపిన కడపటి నివేదికను ఆట్లీగారు సభవారికి చదివి వినిపించిరి ఇందులో జూన్ 20 వ తేదీవరకు జరిగిన సంఘటనలు వివరింపబడినవి. నివేదికలో ఆచిన్ లెక్కుగారిట్లు వ్రాసిరి —

"బీర్‌హాకీమును, బ్రిటిష్ పురోగామి సైన్యములను చుట్టుముట్టుటకు శత్రువు గావించిన ప్రథమయత్నమును బ్రిటిషు కవచితదళములు సైట్సుబ్రిడ్జి-ఎల్ అడాము ప్రాంతమున నెదుర్కొనిన తరువాత స్థితిగతులు మనకు అనుకూలముగా పరిణమించుచున్నట్లు కనబడెను బ్రిటిషువారు నాటిన ముందుగమలమీదుగా శత్రువులు ఛేదించుకొని వచ్చినను సస్లయిలకు వారికి చాల యిబ్బందులుండెను. శత్రువుల యిబ్బందులను వృద్ధిచేయుటకు మనము సర్వశక్తుల ప్రయత్నించి యుంటిమి. తీవ్రతమమగు విమాన దాడులు గావించితిమి. యుద్ధములో నిది అత్యంత విషమఘట్టమై యుండెనని తోచవచ్చును శత్రువు చాల అలసి, ముందొక్క అడుగైనను పెట్టలేనిస్థితి యందుండెను ఇట్టిస్థితిలో మనము శత్రువుపైకి పోగలిగియుండినచో మనకు విజయము కలిగియుండెడిది. కాని జర్మను లెంత అలసియుండిరో మనముగూడ నంతే అలసియుంటిమి వారిమీద పోరు గావించుటకు వీలులేకపోయెను

బ్రిటిష్ తిరుగుదాడి యుక్తకాలమునకుముందే జరిగెను

బ్రిటిషువారు ముంగునులు నాటిన ప్రదేశమునుండి శత్రువు పారదోలుటకు జనరల్ లీ గావించిన తిరుగుదాడి కాలముసరిపక్వం కాకముందే జరిగెను యిస్పుడు స్పష్టమగుచున్నది కాని ఆ సమయమున నట్టి తిరుగుదాడికి మంచిఅవకాశమున్నట్లు కనబడెను శత్రువు మహాఘోరమగు తిరుగుదాడి గావింపగా బ్రిటిష్ సేనలు విశేషనష్టముతో వెనుకకు రావలసివచ్చెను. స్వతంత్ర ఫ్రెంచి సైన్యములు అత్యద్భుతమగు శౌర్యసాహసములతోను పట్టుదలతోను, ఓర్పుతోను రక్షించుచుండిన నీరు లేమి వచ్చిపోయిన తరువాత శత్రువులు సైట్సుబ్రిడ్జి, ఎల్ ఎడాము ప్రాంతమున తీవ్రముపోటులు గావించెను ఇచ్చట పోరాటము అతి భయంకరముగా జరిగెను. మన సైనికులును,

(4-వ పేజి చూడుడు)

ఉత్తరకొరియాలో తిరుగుబాటు

వెయ్యిమందికి పైగా జపానీయులు చంపబడిరి

లండన్, జూన్ 23:—

ఉత్తర కొరియాలో తిరుగుబాటు ఫలితముగా వెయ్యిమందికిపైగా జపానీయులు చంపబడిరనియు జపానీయ సైనిక లక్ష్యములకు విశేషనష్ట మేర్పడినదనియు నిక్కడి వైనీయ కొరియా ప్రజల సమితి కార్యదర్శికి అందిన రూఢికాని వార్తలు తెలుపుచున్నవి. ఈ తిరుగుబాటు హైమో అనే స్థలమందు ఫిబ్రవరి రెండో తేదీని ప్రారంభమై 4 రోజులపాటు జరిగెనని చెప్పబడుచున్నది. పోలీసు ప్రధాన కార్యాలయం, 22 విమానాలు, 68 జపానీయుల యిండ్లను తగులబెట్టి నాశనంచేసినట్లు తెలుస్తున్నది.

గ్లాస్టరుప్రభువు కొలంబో చేరుట

మదరాసుప్రజలకు సందేశము

కొలంబో, జూన్ 23.—

రాజసోదరుడగు గ్లాస్టరుప్రభువు యిక్కడికి యీవారాళ ఉదయం వచ్చారు.

మదరాసులో రక్షణ ఏర్పాట్లను మెచ్చుకొంటూ వారు మదరాసు గవర్నరుగారి కొక సందేశం పంపారు. (అ. ప్రె)

ఆక్యాబుపై దాడి

న్యూఢిల్లీ, జూను 23:—

బర్మాలో జపానీయ లక్ష్యాలమీద రాయలు విమానాలు జూను 22 తేదిని దాడి సలిపెనని విమానశాఖ ప్రధానకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది ఆక్యాబుపై రెండు మారులు దాడిజరిగెను. ఉదయమున పట్టణంమీదను, విమానాశ్రయంమీదను దెబ్బ తీయబడెను. రోడ్లకును, భవనాలకును నూటిగా బాంబులుతగిలెను.

మధ్యాహ్నమున కూడా కొన్ని విమానాలు పట్టణంమీదికి వెళ్ళి బాంబు చేసెను. తేరే విమానాలు మాగ్వే విమానాశ్రయమున బాంబుచేసెను. జపానీయులు నూటిగా విమానధ్వంసకశతఘ్నులు కాల్చినప్పటికి వాటిని లక్ష్యంచేయక మన విమానాలు తమ పనులను నిర్వహించెను.

బ్రిటిషువారి గొప్పరక్షణ సన్నాహములు

లండను, జూను 23.—

లిబియా - ఈజిప్టు సరిహద్దుగీతమీద రోమెలు సేనాని తన జర్మను సేనలను కావుజ్జోనుండి సిడిఓమారువరకు గల ప్రదేశములో కేంద్రీకరించు చున్నట్లు రాయిటరు విలేఖరి వృత్తాంతమువల్ల తెలియుచున్నది.

ప్రధాన జర్మనుసేనను కావుజ్జోవద్దను, కొన్ని సైనికదళములను సిడిఓమారు వద్దను రోమెలు చేర్చుచున్నాడు.

టోబ్రూకునుండి గొప్ప జర్మనుటాంకు దళములు బయలుదేరి గాంబటుదాటి యీ సరిహద్దువంకకు వచ్చుచున్నట్లు తెలిసినది గాంబటు, సరిహద్దుకు 20 మైళ్లదూరం మాత్రమే.

లండను, జూన్ 23 —

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో ఇంకను ఇట్లుకలదు —

"టోబ్రూకు పతనానంతరము యుద్ధము మాటుమణిగినదికాని ఈ స్థితి ఎంతోకాలము ఉండజాలదు ఈజిప్టు సరిహద్దువద్ద యుద్ధ సన్నాహములు సాగుచున్నవి ఇచ్చటజర్మనులు తమ సేనలను చేర్చుట పూర్తికాగానే దాడులు ప్రారంభింతురు. మాకెంతబలమున్నదో పరిశీలించు నుద్దేశ్యముతో కొలదిమంది జర్మనుసైనికులు నిన్నరాత్రి కొద్దిగాయుద్ధము చేసి చూసిరి."

జర్మనులు లిబియా-ఈజిప్టు సరిహద్దుదాటి ఈజిప్టులో ప్రవేశించు ప్రయత్నిమొనరించుటకు ఎక్కువ ఆలస్యము చెయ్యరని లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారు లభిప్రాయపడుచున్నారు

కైరో, జూన్ 23 —

బ్రిటిషుప్రకటన —

"ట్రిగ్-కావుజ్జో ప్రదేశములో కొలది బ్రిటిషుసైనికదళములు చాలా చురుకుగా పనిచేసెను ఇంతవరకు ఈజిప్టు సరిహద్దువద్ద శత్రుసంరంభము చాలా తక్కువగా నున్నది."

బ్రిటిషు సన్నాహములు

సోలుం కొండప్రదేశము దగ్గరనుండి ఈజిప్టు సరిహద్దుగీతమీద కొంతదూరము వరకు బ్రిటిషు భారతీయ సైనికదళములు విశ్రాంతిలేకుండ అహోరాత్రములు పని చేయుచు శత్రువురోగమనమును ఎదుర్కొనుటకై రక్షణలను బలపరచుకొనుచున్నవి

దక్షిణాఫ్రికా సైన్యమునకు నష్టము

టోబ్రూకులో చాలా దక్షిణాఫ్రికాసేన జర్మనులకు చిక్కెను. ఇక్కడ మొట్టమొదట నున్నది దక్షిణాఫ్రికాసేనలే. తరువాత బ్రిటిషు భారతీయ సైనికదళములు వచ్చి చేరెను. కొంత దక్షిణాఫ్రికాసేన గబాలాకు సమీపమట నుండెను

బార్డియా లోనున్న ఆయుధశాలను బ్రిటిషువారు. తమ వెడలిపోకముందు పూర్తిగా నాశనముచేసిరి కాని టోబ్రూకువైన జర్మనులు ఆకస్మికముగా దాడివెడలుటవల్ల అచ్చటియుద్ధసామగ్రి తీసికొనిపోవుటకు బ్రిటిషువారికి వ్యవధి చిక్కలేదు.

ఆస్ట్రేలియా సైనికమంత్రి హెచ్చరిక

మెల్బోర్న్, లండను 23.—

ఆస్ట్రేలియా సైనికమంత్రి ఫోర్డ్ గారు టోబ్రూకు పతనమునుగురించి యిట్లు చెప్పిరి - "ఈ అపజయము సామాన్యమైనదని భావించుట పొరపాటు. టోబ్రూకు, పటకారులో ఒక మెసవంటది రెండవమొన సెబాస్టపూలు

నావలు వెడలిపోయినవి

అలెగ్జాండ్రియా, జూను 23:—

టోబ్రూకులో కొలది బ్రిటిషు యుద్ధనావలును ఒక చిన్న నావయు ఉండెను. నౌకాదళసైనికులను ఎక్కించుకొని అవి అలెగ్జాండ్రియా చేరినవి. టాంకులను జీర వేయుచిన్న పడవలుగూడా ఈ నావలలో గలవు.

నౌకానిర్మాణమునుగురించి సమాలోచనలు

చర్చిలు--రూజ్వెల్టు సంప్రతింపులు

వాషింగ్టను, జూన్ 23:—

చర్చిలు రూజ్వెల్టుగార్లు ఆమెరికను నౌకానిర్మాణాధికారులతోను, చైనా విదేశాంగమంత్రి యుగు సూంగుగారితోను మాట్లాడుచున్నారు.

వాషింగ్టన్, జూన్ 23 —

చర్చిలు రూజ్వెల్టుగార్లు నిన్న అర్ధరాత్రి వరకు సంప్రతింపులు కొనసాగించుచుండిరని రూజ్వెల్టుగారి కార్యదర్శియగు ఎర్లీగారు పత్రికా విలేఖరులతో చెప్పిరి. అమెరికా సంయుక్తరాష్ట్రములకు నౌకాదళ సర్వాధికారియగు కింగుగారితోను రాబిన్సను సాల్టరులితోల్ డార్లింగ్టనులాండు వికరీగార్లతోను నౌకా నిర్మాణమునకు సంబంధించిన ప్రభుత్వాధికారులతోను చర్చిలు రూజ్వెల్టుగార్లు నేటివుపయం సంభాషణలు సాగించుచున్నారు. నౌకలనిర్మాణమును వేగించియు నావలవుపయోగమును గురించియు చర్చ జరుగుచున్నది వికరీగారు అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకానిర్మాణ సంఘమునకు ఉపాధ్యక్షులు, నౌకానిర్మాణమునకు సంబంధించిన ముఖ్యాధికారి అమెరికా సంయుక్తరాష్ట్రములలో తిరుగూడ్చు నావలన్నియు కిరి చరిత్రలను గ్రంథనుండుము. ఆట్లసరిచిన్నుగార్లు యుద్ధనావల నిర్మాణవిషయమును గమనించు చున్న అధికారులు మీరందరును అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వోద్యోగులు

చైనా విదేశాంగమంత్రి పాల్గొనుట

నిన్న చర్చిలు రూజ్వెల్టుగార్ల సంభాషణలలో చైనా విదేశాంగమంత్రియగు సూంగుగారుగూడ పాల్గొనిరి

ప్రస్తుతము ప్రకటన వెలువడకపోవుటకు కారణము

సంభాషణల సారాంశమును నేడు మధ్యాహ్నము పత్రికావిలేఖరుల సమావేశములో రూజ్వెల్టుగారు బయట పెట్టెదరని అనుకొనిరి కాని ఆ పత్రికావిలేఖరుల సమావేశము జరుగదని ఎర్లీగారు ప్రకటించిరి ఇంకను సంభాషణలు ముగియలేదు గనుక ప్రకటనయీయుటకు ఏమియు లేదనియు, రూజ్వెల్టుగారు పత్రికావిలేఖరుల సమావేశములో వచ్చి కూర్చొన్న సంభాషణలు త్వరగా పూర్తిచేయుటకు వీలుండదనియు, వారింకుకు కారణములు తెలియజేసిరి.

సెబాస్టపూలు యుద్ధదారుణస్థితి

ఖార్కోవురంగంలో జర్మను యుద్ధోద్ధతి తగ్గలేదు

రష్యనులు శత్రువులకు వెన్నియ్యక పోరాడుచున్నారు

సెబాస్టపూలు రంగము

మాస్కో, జూను 24 —

సెబాస్టపూలువద్ద యుద్ధము గత 48 గంటలలోను అత్యంతప్రమాదకరముగా తీవ్రమైంది. శత్రుసేనలు అల్పాధికసంఖ్యాకముగా వచ్చి ఘోరముగా భీకరముగా పోరాడుచున్నవి. జర్మనులు 12 డివిజనుల సేనతో పోరాడుచున్నారు (డివిజను అనగా 20 వేలు లేదా 25 వేలసైనికులు గల సేన)

దారుణయుద్ధము

సెబాస్టపూలువద్ద యుద్ధము అతితీవ్రదశలోనికి వచ్చినది సెబాస్టపూలును రక్షించుచున్న రష్యనుసేనలు మొండిపట్టుదలతో పోరాడుచున్నవి. సెబాస్టపూలు చుట్టును ఉన్న గుర్రపుశేషిలోను జర్మను సేనలు పొడుచుకొని కొలదిగా ప్రవేశించినవి

సెబాస్టపూలువద్ద రష్యనుసేనలకంటె చాలా అధికంగా జర్మనుసేనలు దండెత్తి వచ్చెను కాని రష్యనుసేనలు జర్మనులను వెనుకకు కొట్టివేయుచున్నవి.

వెన్నియ్యక పోరాడుచున్న రష్యనుసేనలు

కుబిషేవు, జూను 23 —

సెబాస్టపూలులోని రష్యనుసేనలు పగతురకు వెన్నియ్యక చెక్కుచెదరక పోరాడుచున్నవి గత 24 గంటలలోను జర్మను సేనలు సెబాస్టపూలు గుర్గ్రహాకారంలోనికి దొరబడినవి కాని, యీశత్రుప్రమాదమునుండి తప్పించుటకు సెబాస్టపూలు రక్షణార్థము క్రొత్తసైనికసహాయ మేమియు రాలేదు

సెబాస్టపూలు నగరమును ప్రజలు ఖాళీచేయుట

సెబాస్టపూలులోని జనులు, అందులో ముఖ్యంగా పిల్లలు ఆనగరమును ఖాళీచేసి వలసిపోయిరని రష్యాలోని ప్రవాదపత్రిక వ్రాయుచున్నది

(2-వ పేజి చూడుడు)

ఇండియాయుద్ధరంగనిర్మించు

ఇంటిలో దీపము తక్కువగా వాడినచో

కర్మాగారములలో యెక్కువ విద్యుచ్ఛక్తి చేకూరును.

మీకు వీలయినప్పుడెల్లను దీపములు ఆర్పివేయుడు. ఇండియా యుద్ధపరికరముల ఉత్పత్తికి లభ్యముకాగల విద్యుచ్ఛక్తియంతయు కావలెను.

విద్యుచ్ఛక్తిని తక్కువగా వాడుడు

ఇంటిలో దీపము ఆర్పివేయుడు

కర్మాగారములో దీపము వెల్గించుడు.

WANTED

BOMBAY TECHNICAL INSTITUTE (Government-recognised), Bombay 27, provides intensive short-time Courses in Radio Servicing, Radio Engineering, Electrical Engineering, Wireless Telegraphy, etc., for non-matric to Intermediate standard students. Moderate fees, Government Certificates and Diplomas, Hostel attached. New Management. Illustrated Prospectus on two-anna postage. Apply PRINCIPAL.

వేలము అమ్మకము

కే. సి. గంగయ్యచెట్టి & కృష్ణయ్య చెట్టి & కంపెనీ ఇన్సాల్వెన్సీలు

ఐ. పి. నెం. 41 & 58 of 1939

చిత్తూరుజిల్లా, వేల్కూరుగ్రామము లోని భూములు, స్థలములు, చిత్తూరు జిల్లా, పెద్దకాల్వగ్రామము (వేల్కూరు) నందలి మామిడితోట వేలముదారులైన మెసర్స్. ముర్రే అండ్ కంపెనీవారిచే 1942 జులై 17 వ తేదీ శుక్రవారము మధ్యాహ్నం 1 గం॥కు చిత్తూరుజిల్లా వేల్కూరుగ్రామములోని గ్రామచావడియందు వేలము వేయబడును. మిగతావివరములకు మద్రాసు ఆఫీషియల్ అసైనీగారికి గాని లేక మద్రాసు 2/18; మౌంటురోడ్డులో వేలముదారులైన మెసర్స్. ముర్రే అండ్ కంపెనీవారికి గాని వ్రాసి తెలిసికొనుడు.

టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, 1942.43 సంవత్సరమునకు కాకినాడ పోర్టు కన్సర్వెన్సీ బోర్డువారికి యీదిసువ సదహరించిన స్టోరు మొదలయిన సామానులు సప్లయిచేయుటకుగాను టెండర్లు పిలువబడినవి.

కాకినాడ పోర్టుఆఫీసరువారివద్ద టెండరు ఫారములు ఒక్కొక్కజతకు సామానులిస్టుతో సహా ఒకరూపాయి పంపించి నట్లయిన దొరకును.

(1) రంగులునూనెలు.
(2) ఇంజనుల కుపయోగపడే నూనెలు.
(3) మనిల్లా మరియు కొబ్బరితాళ్లు.
(4) లోహపు సామానులు, తదితర సామానులు.
(5) రాతిసిబ్బెర్లు.
(6) తెల్లమడ పంటచెరకు.
(7) మట్టిపడవలు దిగుమతిచేయుటకు.

తదితర వివరములకు కాకినాడ పోర్టు ఆఫీసరువారికి వ్రాసి తెలిసికొనవలెను.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ది 5-6-1942 సం॥రం తేదీన ఆంధ్రపత్రిక నెం 8 రు పేజీ 6 వ కాలములో కేసరపల్లి ఆంజనేయులు బలభద్ర రామకృష్ణయ్య, కేసరపల్లి ఆంజనేయులు అండ్ కో అని ప్రకటించిన ప్రకటనను చూచినాను.

ఆ ప్రకటనలో వ్రాయబడిన సంగతులు కేవలము అబద్ధములు. ది 11. 1986 తేదీన వరదాముత్తయ్యప్పన్ పిళ్ళై 5 సెంబురులు పెట్టబడిన పుగాకు కమీషన్ కొట్టులో నేను భాగస్థుడనుగాను గుమాస్తానేమాట అబద్ధం. ది 1 6 1942 తేదినుంచి పార్టనర్లతో నాకు కల్గిన అభిప్రాయభేదములచేత సదరు కంపెనీలోనుండి తగ్గిపోవలసివచ్చినది. ఇకముందు జరుగబోవు కోర్టువ్యవహారములకు అనుకూలము గలుగునను వుద్దేశ్యముతో మాగుమాస్తా అని వ్రాసినారుగాన ఆట్టి వ్రాతలు సత్యవిరుద్ధములని పత్రికా పాఠకులకు మనవిచేయుచున్నాను.

శిరివల్లి శీతారామయ్య,
నెం. 122, వరదాముత్తియ్యప్పన్ వీధి,
మదరాసు, జి. టి.

అడ్రసు మార్పు

ప్రస్తుతయుద్ధపరిస్థితులచే కాకినాడ కాకా టైరు లంక రామారావుగారి ఆఫీసు తాత్కాలికముగా తణుకు మార్చడమైనది. హోమియోపెడికల్ హాలు, వేల్పూరు రోడ్డు, తణుకు.

ఘనసార చందిని

శిరోరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందు శిరోరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకునుందిని అత్తరుసీసా రు0-8-0

పి. శి. ఏ. అందు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేవి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

గంటల పంచాగం

చిత్రభానుసం॥ నిజజ్యేష్ఠశు॥ ద్వాదశి 1942 సం॥ జూను 25 గురువారం

సు॥ ద్వా రా 1-32 విశా రా 11-44
వర్జ్యం ఉ 6-22 మొ 7-25 కు.

శు॥ త్రయోదశిజూను 26 శుక్రవారం

సు॥ త్ర రా 11-10 అనూ రా 10-11
వర్జ్యం రా 3-28 మొ 4-57 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూన్ 24 తేది బుధవారము

లవాలు ధోరణి

పెటెయిన్ సేనాని నాయకత్వమున ఫ్రెంచిప్రభుత్వము ఇంతవరకును, జర్మనీ కనేకవిధముల తోడ్పడుచున్నను, తాటస్థ్యధర్మమునకు మాత్రము అణుమాత్రమును తప్పివర్తించుట లేదని చెప్పుకొనగల్గుచుండెను. లవాలు ప్రధానమంత్రి పదవికి వచ్చినపిమ్మట క్రమముగా నాస్థితి మారినది. లవాలు నేడు బహిరంగముగ తాను జర్మను విజయమునే కాంక్షించుచుంటి నని ప్రకటించుచున్నాడు. ఇట్టిప్రకటనవలన, బహుశా నాజీ నాయకుల అభిమానమును సంపాదింపగల్గుదనని లవాలు ఆశించి యుండును. ఈ వైఖరి క్రియారూపమును దాల్చునంతవరకు మిత్రమండలి ఏమియు ఆందోళనపడ నక్కర లేదు. కాని, వైప్రకటనతో బాటు లవాలు ఇప్పుడు, జర్మనీకి కార్మికులను సప్లయి చేయుటకు అంగీకరించుట వలన, జర్మనీకి ఫ్రాన్సు ఇకమీద చురుకుగ తోడ్పడ నున్నదని స్పష్టమగుచున్నది.

ఈ పద్ధతిని, లవాలు ఫ్రెంచి నౌకాదళమును ఆక్సిసు నాయకుల కప్పగించుట కెక్కువ కాలము పట్టదు. అందుచే, ఫ్రెంచి ప్రభుత్వ చర్యలను మిత్రమండలి ఇకమీద ఎక్కువ జాగ్రత్తగ గమనింపవలసియుండును. యుద్ధపరిస్థితులు ఆక్సిసురాజ్యముల కనుకూలముగ మారినకొలదియు, లవాలు, నాజీనాయకుల సంతృప్తిపరచుట కెట్టి చర్యలకైనను పూనుకొనవచ్చును. ఆక్సిసుతో సహకార మొనర్చుట ఫ్రెంచి ప్రజల కేమాత్రమును ఇష్టము లేదను విషయము నిజమే. లవాలు చర్యలు, ఫ్రాన్సునం దిదివరకే తీవ్రమగు అసంతృప్తిని వ్యాపింపజేసియున్నవి. కాని, మిత్రమండలినుండి సహాయము లేనిది, ఫ్రెంచి ప్రజలు లవాలునుండి గాని, జర్మనుదాస్యశృంఖలములనుండి గాని తప్పించుకొనజాలరు. ఫ్రాన్సునం దైనను కేక, ఐరోపాపడమటి తీరమునైనను మిత్రమండలి త్వరితముగ రెండవ రంగమును ప్రారంభించిననే దప్ప ఫ్రాన్సును లవాలు దుస్తంత్రములనుండి తప్పించుట సుసాధ్యము గాదు.

పారిశ్రామిక ప్రదర్శనశాలలు

మదరాసు పరిశ్రమల సంఘము వారిపుడు ప్రకటించిన నివేదిక, 1941—42 సంవత్సరమున మంచి యభివృద్ధినే వెల్లడించుచున్నది. ఈ రాష్ట్రమున ప్రస్తుతము 20 జిల్లాలలో స్థిరమగు స్థానికపారిశ్రామిక ప్రదర్శనశాలలు నెలకొల్పబడి యున్నవి. వీనికిదోడు చెన్నపట్టణమున రాష్ట్రీయప్రదర్శనశాల యొకటి గలదు. ఈప్రదర్శనశాలకు వచ్చిన ప్రేక్షకుల సంఖ్య, వెనుకటి వత్సరముతో పోల్చినయెడల 15262 నుండి 10409 కు తగ్గినది. ఈ తగ్గుదలకు, గత డిసెంబరునుండియు, యుద్ధపరిస్థితులవలన నగరమునందలి ప్రజలు ఇతర ప్రాంతములకు తరలిపోవుటయె కారణమని నివేదికయందు సూచింపబడెను. ఐనను ప్రదర్శింపబడిన పారిశ్రామికవస్తువుల సంఖ్య మాత్రము హెచ్చినది. ఇదిగాక, ఈ రాష్ట్రమున లభించు పారిశ్రామికవస్తువుల గురించియు, ముడిపదార్థముల గురించియు దెలిసికొన గోరినవారికి, ఈ సంఘము వారు వివరముల తెలిపి సహాయ మొనర్చిరి.

ఈ సందర్భమున జిల్లాప్రదర్శనశాలల స్థితి అంత ప్రోత్సాహకరముగ నున్నటులగ నుపింపదు. వానికి తగినంత ఆర్థికసౌకర్యము లేక పోవుటయే యిందుకు కారణము. జిల్లాబోర్డులు, పురపాలక సంఘములును, ఇట్టి ప్రదర్శనశాలలకు స్వల్పముగ సహాయమొనర్చుచున్న విషయము నిజమే. స్థానికముగ నెక్కువ పరిశ్రమ లున్నయెడల, వాని సహాయముతో నీ ప్రదర్శనశాలలు ఒకమాదిరిగ పని చేయగలుగును. కాని కొంతకాలము వరకును ఈ దేశమునం దట్టి పారిశ్రామికాభ్యుదయమున కవకాశము గనుపింపదు. అందుచే, స్థానిక సంస్థలతోబాటు ప్రభుత్వమువారుగూడ, ఇట్టిపారిశ్రామిక ప్రదర్శనములకు విరివిగ విరాళముల నొసగుచుండవలెను, లేనిచో, జిల్లాప్రదర్శనశాలలు అభివృద్ధిపొంది, ప్రజల నధికముగ నాకర్షింపగలుగుట కష్టసాధ్యము.

వ్యాఖ్యలు-విమర్శలు

"భారత స్వాతంత్ర్యాశయం పట్ల అమెరికన్ పౌరులు అత్యంతమైన సానుభూతిని చూపుతున్నారు. భారత ప్రజాశయం సిద్ధించడం ఏవిధంగా చూచినా అమెరికావారికి కావలసిన విషయమే. కాని, భారతదేశానికి స్వాతంత్ర్యం ఇప్పించేవిషయంలో అమెరికా చేయగల ప్రయత్నానికి కొంత హద్దున్నది. అమెరికా బ్రిటనును ఆజ్ఞాపించటానికి వీలు లేదు." అంటూ లూయీఫిషర్ అనే అమెరికన్ గ్రంథకర్త - పత్రికారచయితల బొంబాయి పత్రికారచయితల సమావేశంలో మాట్లాడాడు.

* * *

భారతప్రజలెన్నడుగానీ పరులసహాయంవల్ల తమకు స్వాతంత్ర్యం సిద్ధించవలెనని ఆశించలేదు. స్వయంసహాయంవల్లనే, వీరుల త్యాగంచేతనే స్వాతంత్ర్యం గడించటానికి కాంగ్రెసుమహాసభ ఎంతోకాలంగా పాటుబడుతున్నది. అంతమాత్రాన భారతదేశం ప్రపంచప్రజల సానుభూతిని తృణీకరిస్తున్నదని భావించనక్కరలేదు. ప్రపంచంలో ప్రతిదేశంయొక్క నైతికబల, సహాయసంపదలూ భారతీయులకు కావలసినవే. కుదుకు బ్రిటిషువారిని కూడా నైతికంగా లోబరుచుకోవాలని భారతీయులు ప్రయత్నించడంలో ఆశ్చర్య మేమీ లేదు.

* * *

భారతదేశాన్ని స్వతంత్రంగా చేయవలసిందని అమెరికా బ్రిటనును ఆజ్ఞాపిస్తుందని గాని, బ్రిటను ఆ ఆజ్ఞను పాలిస్తుందనిగాని కించిత్తు రాజ్యాంగ పరిజ్ఞానం కలిగిన భారతీయు డెవ్వడూ విశ్వసించడు. కాని, భారత స్వాతంత్ర్యం పట్ల అమెరికను ప్రజలకు నిజంగా అంతటి సానుభూతే వున్నట్లయితే, ఈ యుద్ధంలో పూర్తిగా అమెరికావారి సహాయం మీద ఆధారపడిన బ్రిటను, భారతప్రజాశయాన్ని పాటించకుండా వుండటం అసంభవం. భారతదేశ స్వాతంత్ర్యాన్ని నిరాకరించడంలో బ్రిటను అధర్మంగా ప్రవర్తించినట్లు అమెరికా గట్టిగా నమ్మినయెడల అమెరికా బ్రిటిషు ప్రభుత్వానికి ఆమాత్రం సలహాయివ్వగల స్థితిలో లేదా? అమెరికా భారతదేశంపట్ల తన సద్భావాన్ని రుజువు చేసుకోవలచినట్లయితే ఇప్పటికైన కూడా మించిపోయింది లేదు. కాని అమెరికా అందుకు సంసిద్ధమా?

* * *

బలం వుడిగినకొద్దీ ముస్లింలీగు నాయకులైన జిన్నాసాహేబుగారి ప్రగల్భాలు ఎక్కువౌతున్నవి. బెంగాలు ప్రధానామాత్యుడు ఫజల్ హక్కుగారు జిన్నాగారి నాయకత్వంవల్ల ముస్లింసంఘానికే ఎంతటి అనర్థం వాటిల్లుతున్నదో బుజువు చేసి, ప్రోగ్రెసివు ముస్లింలీగును స్థాపించటానికి తీవ్రప్రయత్నం చేస్తున్నారు. జిన్నాసాహేబుగారు తమ బ్రెయిన్ పడిపోతుందేమో అన్న భయంతో కాంగ్రెసు నాయకుల దూషణతో ప్రారంభించి, బ్రిటిషు ప్రభుత్వంపట్ల సానుభూతిప్రకటనతో ముగించారు.

* * *

ముస్లింలీగు బ్రిటిషురాజ్యాధికారాన్ని కోరటం లేదని పెద్దగా ప్రకటించినప్పటికీ, కె. యం. మున్షీగారు చెప్పినట్లు బ్రిటిషు ప్రభుత్వంవారి అండచూసుకొని కాంగ్రెసును అణచివేయటానికే జిన్నాసాహేబుగారు ఆది నుంచీ సంకల్పిస్తున్నారనటానికి సందేహం లేదు. ముస్లింలీగు కూడా దేశస్వాతంత్ర్యం విషయంలో పట్టుదల కలిగి వున్నదనీ, కాంగ్రెసు ముస్లింలీగులు రెండూ కలిసి స్వాతంత్ర్యసంపాదనకు కృషిసలపగలవనీ కాంగ్రెసున్నూ, గాంధిమహాత్ముడున్నూ కొంతకాలం భ్రమచెందినమాట వాస్తవమే. మహాత్ముని కిప్పుడాభ్రమ తొలిగిపోవటం దేశానికి క్షేమకరం. స్వాతంత్ర్యంకోసమై కాంగ్రెసు తీవ్రంగా ప్రయత్నించబోయే తరుణంలో జిన్నాగారు ఈ ప్రకటనచేయటంవల్ల భారతస్వాతంత్ర్యానికి ముస్లింలీగు ప్రబలవిరోధి అని స్పష్టం అవటంలేదా?

* * *

విదేశపరిపాలన అంతరించినంతమాత్రాన స్వపరిపాలన ఎలా సిద్ధిస్తుందని జిన్నాసాహేబుగారడిగే ప్రశ్న అర్థవంతంగా లేదు. రోగంతో బాధపడేవాడికి వైద్యుడు చేయగలిగిందీ, చేయవలసిందీ ఏమిటి? రోగాన్ని పోద్రోలటంకాదా? రోగాన్ని పోగొట్టటమే ఆరోగ్యాన్ని పునరుద్ధరించడం. భారతదేశానికి పట్టుకొన్న జాడ్యం పారతంత్ర్యం. పారతంత్ర్యాన్ని పోగొట్టటమే ప్రజానాయకుల కర్తవ్యం. జబ్బు నయమైన పిమ్మట బలపర్థకౌషధాలిచ్చినట్లు పరాధీనత తొలగినపిమ్మట దేశానికి స్వపరిపాలనా విధానాలనుగురించి ఆలోచించవచ్చు. బండికిముందు కట్టవలసిన గుఱ్ఱాన్ని వెనుకకుకట్టితే బండి ముందుకు సాగేదట్లా.

ఫార్వర్డుబ్లాకు సభ్యుల అరెస్టులు

పలుచోట్ల సోదాలు

ఢాకా, జూన్ 23:—

ఢాకా నగరమున అక్కడక్కడ పోలీసులు సోదాలు జరిపి కాంగ్రెసువాగు లనేకులను అరెస్టుచేసిరి.

బొంబాయిలో సోదా

ఫార్వర్డుబ్లాకును అక్రమసంఘంగా ప్రకటించిన కారణమునపోలీసులు నిన్న బొంబాయి ఫార్వర్డుబ్లాకుభవనమును సోదాచేసి సీలుచేసిరి.

బీహారు ఫార్వర్డుబ్లాకు సంస్థల రద్దు

పాట్నా, జూన్ 23:—

ఫార్వర్డుబ్లాకు అక్రమసంఘంగా ప్రకటింపబడినందున బీహారు రాష్ట్రంలో గల ఫార్వర్డుబ్లాకు సంఘాలన్నిటిని ఎత్తివేస్తూ రాష్ట్రీయ కార్యదర్శి ప్రకటన గావించెను.

మెమెన్సింగులో ఫార్వర్డుబ్లాకు ఆఫీసు ముఖ్య సభ్యుల యిండ్లను పోలీసులు సోదాచేసిరి. టపును ఆఫీసునుండి పోలీసువారు కొన్ని పత్రములను తీసుకొని జిల్లా దానిని సీలుచేసిరి.

అలహాబాదులో సోదా

అలహాబాదు కార్యాలయాన్ని కూడా పోలీసులు సోదాచేసి దానిలోని గ్రంథాలు, కాగితాలు యితరసామానులు తీసుకొనిపోవడు భవనమును సీలుచేసిరి.

మదరాసు కుట్రకేసు

ఇద్దరు తప్ప అందరు ఖైదీల విడుదల

మదరాసు, జూన్ 24:—

మదరాసు కుట్రకేసులో శిక్షవిధింపబడిన ఖైదీలలో యీరోజువారిని ప్రభుత్వంవారు విడుదలచేసిరి. వారికి మిగిలియున్న శిక్షలు జరిమానాలు రద్దుచేసిరి.

ఎస్. ఎం. కుమారమంగళం, ఎస్. సుబ్రహ్మణ్యశర్మ, పి. రామమూర్తి, సి. ఎస్. సుబ్రహ్మణ్యం, ఉమానాథరావుగార్లు. మిగిలిన ఇరువురిలో హనుమంతరావు పారిపోయి దొరకలేదు. కరేలియనుగారిని విడుదలచేయలేదు.

కోయిల్పట్టి కుట్రకేసులో శిక్షింపబడిన మొత్తం 10 ఖైదీలను విడుదలచేయ ఉత్తరువు చేసిరి.

మధురలో 38(1) డిఫెన్సురూలుప్రకారం శిక్షింపబడిన కాలమేఘంగారినికూడ విడుదలచేసిరి.

సిమ్లా-కాల్కా-రైలు మోటారు దురంతం

దుండగం జరిపినవారి ఆచోకి

న్యూఢిల్లీ, జూను 23:—

పాగాధరించిన యిద్దరు సాయుధులగు వ్యక్తులు తమ ఆకారము తెలియకుండుటకు తమ ముఖమును పాగామొనతో కప్పుకొని కాల్కా సమీపమున శనివారం నాడు రైలు మోటారును అటకాయించి దోపిడీ జరిపిన వివరములు యిపుడు తెలుస్తున్నవి. డ్రైవరును కాల్చివేయగనే ఆ యిరువురిలో ఒకవ్యక్తి డ్రైవరు ఎడమప్రక్కన నుండిన తలుపును తెరచి ఇంగ్లీషుభాషలో బాగా మాట్లాడుతూ ప్రయాణికులు చేతులుపైకెత్తి లోబడాలని హెచ్చరించెను. అంతట రెండో వ్యక్తి సహాయ్యంతో అతడు బండిలోనుండిన మిలిటరీ ఉద్యోగులను సివిలియనులను బుద్ధిపూర్వకముగా వేరుచేసి, తతిమవారినిక్రిందికి దిగమని ఉత్తరువుచేసెను. బండిడ్రైవరును అంబాలా ఆసుపత్రిలో చనిపోయిన మార్టిన్‌గారు యిద్దరు మాత్రమే చంపబడ్డవారిలో సివిలియనులు. ఆజ్ఞాపించిన వెంటనే మార్టిన్ గారు చేతులెత్తి లొంగలేదనే కారణమున వారు మార్టిన్‌గారిని చంపినట్లు తెలుపబడుచున్నది. ప్రయాణికుల పైకం తీసుకోవలెనని ఆమనుష్యులు ముఖ్యముగా యత్నించలేదు.

అమెరికా సైనిక వ్యయం

4282 కోట్ల డాలర్ల బిల్లు ఆమోదము

వాషింగ్టన్, జూన్ 24:—

4282 కోట్ల డాలర్ల అమెరికా సైనిక వ్యయబిల్లును ప్రతినిధులసభ ఆమోదించెను. ఇంతగొప్పమొత్తము వ్యయము అమెరికా చరిత్రలో మరెన్నడు జరుగలేదు.

అర్జంటైను అధ్యక్షుని రాజీనామా

బోనోఅయర్సు, జూన్ 23—

కంటిచూపు మందంగానుండిన కారణమున రెండేండ్లనుండి తన ఉద్యోగ కార్యాలను నిర్వర్తించకుండిన అర్జంటైను అధ్యక్షుడు ఆ రిట్జుగారు తమ పదవికి రాజీనామా నిచ్చిరి. ఆ రాజీనామాను ఆతడు కార్యదర్శి సోమవారంరాత్రి అధికారిత్యాధ్యవపరచెను. ఉపాధ్యక్షుడైయుండి యింతవరకు తాత్కాలిక అధ్యక్షుడుగను నిర్వహిస్తుండిన కాస్టిల్లోగారు వెనుకటి అధ్యక్షుని ఉద్యోగకాలము పూర్తిఅయ్యేవరకు అర్జంటైను రాజ్యాంగం ప్రకారం తనంతటతానే అధ్యక్ష పదవిని బహుశా గైకొనవచ్చునని ఎంనబడుచున్నది. కాస్టిల్లోగారు యుద్ధంలో తాటస్థ్యంకలిగి యుండాలనే భావం కలవారు.

డక్కాలో మళ్లీ హిందూ ముస్లిం కొట్లాటలు

డక్కా, జూను 23:—

డక్కాలో మళ్లీ హిందువులకు ముస్లిములకు కొట్లాటలు ప్రారంభమయినాయి. ఈ సారి అల్లరులు ప్రారంభమయినతరువాత నేటి సాయంకాలంవరకు 8 మంది చనిపోయారు. 40 మందికి గాయాలు తగిలాయి.

నేడు రెండు బళ్లల్లో వెళుతున్నవారిని కొట్టారు. ఒక బండిలోనివారిలో యిద్దరిని కత్తులతో పొడిచారు. రెండవ బండిలోని వారిలో కొందరికి గాయాలు తగిలాయి.

నిన్న సాయంకాలమున మరి ముగ్గురిని కత్తులతో పొడిచారు, వారిలో యిద్దరు హాస్పిటలులో నేడు పుదయమున చనిపోయారు.

నేడు సాయంకాలము 5 గంటలవరకు 16 మందికి గాయాలుతగిలాయి. వీరిలో ముగ్గురికి బలమైన గాయాలు తగిలినందున వారికి చికిత్సచేసి పంపివేశారు.

ఒక పిల్లవాని శవమును వక గోతిలోనుంచి యీవాళ మధ్యాహ్నము పైకితీశారు.

మద్రాసు హైకోర్టు

సెలవుల ఆనంతరం త్యాగరాయనగరులో తెరిచారు

చెన్నపురి, జూన్ 24:—

మద్రాసు హైకోర్టు ఇవాళ ఉదయం వేసంగి సెలవుల ఆనంతరం త్యాగరాయనగరులోని ఏంజెల్సు కాన్వెంటులో తెరిచారు.

కృష్ణజిల్లా జడ్జి

ఖా. బ. యూహ్యాలిసాహేబుగారు చెంగల్పట్టు జిల్లాజడ్జిగ నియమింపబడిరి. అక్కడ నున్న కె. ఎస్. గణేశయ్యరుగారు కృష్ణాజిల్లా జడ్జిగ నియమింపబడిరి.

డబ్ల్యు. వి. పెరుమాళుగారి సెలవు రద్దుచేసి, మదరాసు ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరక్టరుగ నియమింపబడిరి.

వి. ఎస్. రామస్వామిశాస్త్రిగారు, స్పెషలుప్రెసు అడ్వైజరు ఒకసెల సెలవుపెట్టినందున నేటినుండి వారిస్థానే అచున్ని మీనసుందరు (అసిస్టెంటు సెక్రటరీ) నియమింపబడిరి.

రైలుమార్గము నాక్రమింప జపానుయత్నం

షాంగైనుంచి సింగపూరుకు ఒక్కటే రైలుమార్గం జపాను నిర్మించునట

చికియాంగు-కియాంగ్సీ రైలుమార్గము జపానువశం కాలేదు

బొంబాయి, జూను 23:—

చైనా సైనికశాఖాధికారి గురువారం సాయంకాలం పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పెను:—

గతవారంలో కియాంగ్సీవద్ద జపానుసేనలు విశేషంగా ముందుకుపోలేదు. చికియాంగు-కియాంగ్సీ రైలుమార్గముమీద అక్కడక్కడ 4 పెద్ద జపాను సేనలు చేరియున్నవి. ఈ సేనలమధ్య 62½ మైళ్ళ దూరముగా పొత్తుకలియకుండా ఉన్నవి. ఈరైలుమార్గమును రక్షించుటకు చైనాసేనలు స్థిరంగా నిలువబడియున్నవి. ఈ చైనాసేనలను జపానుసేనలు ఛేదింపజాలకున్నవి. కాని, క్వాంగ్సింగుకు దక్షిణంగా 5 మైళ్ళలో తీవ్రపోరాటం జరుగుచున్నది. షాంజోవద్దను, కింక్వద్దను జపానుసేనలు కేంద్రీకరించుచున్నవి.

గత 48 గంటలలోను జపానుసేనలు ముందుకుచొచ్చుకునివచ్చుటకు కొలదిగా ప్రయత్నించుచున్నాడని సూచనలు కన్పించుచున్నవి.

చైనా దక్షిణప్రాంతంలో క్వాంగుటంగ రంగమున కాంటను - హాంకో రైలుమార్గము వెంట జపానుసేన ఉత్తరముగపోవుచున్నది. కాని పీనదితూర్పుతీరమున ఒకచోట ఆజపానుసేన నిరోధింపబడినది. ఆప్రదేశం కాంటనుకు నాయవ్యంగా 47 మైళ్లదూరంలో ఉన్నది. కాంటనుకు యీశాన్యంగా ఒకచోట జపానుసేన నిరోధింపబడుటవలోంగాక, వెనుకకుకూడా తరిమివేయబడెను. టాంగూయీవద్దకూడా మరొక జపానుసేన కొలదిగా ముందుకుపాగల్గెను.

షాంగై - సింగపూరు రైలుమార్గ నిర్మాణసంకల్పం

చైనాప్రభుత్వ ప్రచురణశాఖా ప్రధాన మంత్రియగు డాక్టరు షీచీగారిట్లు విదేశీయపత్రికా ప్రతినిధులతో ఇట్లు విదేశీయ పత్రికాప్రతినిధులతో చెప్పిరి:—

మేనెల 15 తేదీ నుండియు, జపానువారు చైనాలో తీవ్రంగా యుద్ధంసాగించారు. జపానువారిప్పుడు చైనాలోఏదోఒక్కొక్కచోట ఒక్కొక్కమారుగా తమసేనలను కేంద్రీకరించి ప్రయోగించుచున్నారు.

చాంగ్షామీదకు జపానువారు ఇదివరలో దండెత్తినప్పుడు సాగించిన నాటికంటె ఇప్పుడు జపానువారు చాలా అత్యధికమైన సేనలను చికియాంగు-కియాంగ్సే రైలుమార్గమును పట్టుకొనుటకుతీసికొనివచ్చుచున్నారు. వాలా విమానాలను కూడా తెచ్చుచున్నారు. 5 వారాలు పోరాడిన పిమ్మట జపానువారు కియాంగ్సీ నగరమును చికియాంగునుపట్టుకోగల్గిరి. కాని, చైనా సేనలు జపానుసేనను భేదించి, జపానుసేనల మకాములచెనుకనైపుకు చేరిపోరాడగలుగుచున్నవి. మిత్రమండలివారు చైనాలో ఏప్రదేశములందు స్థావరమేర్పరచుకొని జపానుమీదకు దాడి నెడలుటకు వీలున్నదో ఆ ప్రదేశములను జపానువారిప్పుడు ఆక్రమించుచున్నారు.

ఇటీవల జపానురేడియోలో యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేయబడెను. షాంగైనుండి సింగపూరుకు హాంచో, ఫూచెంగు, నాంచెంగు, ఇండోచైనా, తాయిలాండు మీదుగ జపానువారొక రైలుమార్గమును వేయుటకు సంకల్పించియున్నారు. ఈ విధంగా ఆసియా ఖండము యొక్క ఉత్తరమునుంచి దక్షిణంగా రైలుమార్గ సంబంధం జపానుకు ఏర్పడుటవల్ల చైనాలో యుద్ధమును జపానువారు మరింతను సులభంగ సాగింపగలరు.

మోజీ- పోమెనోసెకీలమధ్య జపానునుంచి క్యూరియాకు సముద్రమునుండాజలగర్భ పారగమార్గ నిర్మాణమును జపానువారు పూర్తిచేయుటవల్ల కొరియాకు జపానుసేనలు సులభంగ చేరగలవు. మంచూరియాకు కొరియాకు యిదివరకే రైలుమార్గము ఏర్పడియున్నది. నాంచెంగు మీదుగ సింకింగుమీదుగ కొరియాతో మంచూరియాతో జపానుకు సంబంధ మేర్పడియున్నది. కాబట్టి చైనాలో జపానువారి సంకల్పం ఎటువంటిదో ఇప్పుడు బోధపడగలదు.

చికియాంగు కియాంగ్సీ రైలుమార్గము మీదకు జపానుసేనలు సాగించుచున్న దండయాత్ర నిరోధింపబడుట ఎంత అవసరమో పైజెప్పిన విషయములవల్ల బోధపడగలదు. ఈ రీతిగా నిరోధించి జపానువారి పురోగమనమువల్ల కలిగే అపాయమును అపివేయవలెను.

చైనాయెడల భారతీయులు వెల్లడించెడి సుహృద్భావమునకు సేనెతయు సంతసించుచున్నాను. భారతీయుల క్షేమాభ్యుదయములనుకూడా చైనావారు సదా అభిలషించుచున్నారు.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

క్రిమియాలో జర్మనుల ఉద్ధతి తగ్గలేదు

క్రిమియాప్రాంతంలో జర్మనుల ఉద్ధతి తగ్గినట్లుగా సూచనలు లేవు. దక్షిణభాగంలో నున్న జర్మనుసేన 5 కార్లు ముందుకుపోవలెనని దండెత్తివచ్చెను. కాని, రష్యనులచే వెనుకకు తరిమివేయబడిరి. జర్మనులు చాలా మంది మరణించిరి. వారు కొన్నిటాంకులు విడిచిపెట్టి పారిపోయిరి.

సెబాస్టపూలు రంగములో శత్రుసేనలకు అపారనష్టము కలుగుచున్నది.

ఇంతవరకు రష్యాయుద్ధములో రుమేనియను సైనికులు, మరణించినవారున్నూ గాయపడినవారున్నూ కన్పించనివారున్నూ 1,60,000 మంది లెక్కతేలినట్లుగా రుమేనియాలోని బుఖారెస్టునగరపు రేడియోలో చెప్పబడెను.

ఖార్కోవు రంగము

కుబిషేవు, జూను 23:—

ఖార్కోవుపద్ద ఒకచోట జర్మనులు ఒక నదిదాటిరి. కాని, జర్మనులను రష్యనులు తిరిగి వెనుకకు తరిమివేసి అవలి పడమటి యొడ్డునవున్న కొన్ని గ్రామాలను తిరిగి రష్యనుసైనికు లాక్రమించిరి. శనివారంనాడు జర్మనులు యీరీతిగా వెనుకకు తరిమివేయబడిరి. గత 15 దినములనుండియు జర్మనులు చాలా అత్యధికమైన సేనతో యీప్రాంతంలో పోరాడుచుండినను, విశేషంగా ముందంజవేయలేదు.

రష్యనుల పురోగమనం

ఖార్కోవురంగములో ఒకచోట రష్యనులను జర్మనులు కొలదిగా ముందుకుత్రోసివేయగల్గిరి. అని నేడు మంగళవారంరాత్రి మాస్కోరేడియోలో చెప్పబడెను.

రష్యనుసైనికులు తిరిగి సమావేశమై జర్మనులపై తిరుగుబాడి సాగించి జర్మనుల ఆక్రమణలోనున్న ఒక జనావాసమును తిరిగి రష్యనులు ఆక్రమించుకోగల్గిరి. జర్మనుల తాలూకు 3 ఫిరంగులను, 13 టాంకులను కూడా తీసుకొనిరి.

ఇతరరంగములలో జర్మనులను రష్యనులు వెనుకకు తరిమివేసిరి.

క్లిష్టపరిస్థితులు

ఖార్కోవురంగములోకూడా యుద్ధము మరింత తీవ్రమైనది. ఇక్కడకూడా పరిస్థితులు చాలాక్లిష్టంగా దుష్కరంగానేఉన్నాయి. ఇచటి రష్యను సైనికస్థావరములపై జర్మనులాక తీవ్రమైనదాడి సల్పిరి. కాని రష్యను సైనికశ్రేణులను చొచ్చుకొని ప్రవేశింపజాలక పోయిరని పాలువింటర్టను గారు చెప్పిరి.

జూను 23 తేదీని ఖార్కోవుపద్దదండెత్తి వచ్చిన శత్రుసేనలతో రష్యనులు పోరాడిరి. రష్యనులు క్రొత్తస్థావరములకు కొంచెంగా వెనుకకు మరలెను.

ఖార్కోవులో 30 డివిజనుల జర్మనుసేన

జూను 10 వతేదిని ఇచటి జర్మనుసేనాని యగు వాన్ బాక్ గారు 30 డివిజనుల జర్మను సేనను ఖార్కోవుప్రాంతములో చేర్చియుంచిరి. ఇంత పెద్దసేన నింకొకదానిని ఎకిలాను పద్ద నిల్వసైన్యంగా చేర్చియుంచిరి. టాంకుల దళములు ముందుకు సాగుటకు పూర్వం, జర్మనువిమానాలు దాడిచెడలి బాంబులు వేయసాగెను. రష్యనుసేనలమీదకు మొట్టమొదటిదినమున జర్మనువిమానాలు వేయి పర్యాయములు దాడిచేయబడెను. అటుపిమ్మట కొండివిరిగి మీదపడినట్లుగా జర్మను టాంకులు దండెత్తివచ్చెను. కాని అవియన్నియు ధ్వంసంచేయబడెను. చెదరగొట్టబడెను. వారం దినములు ఏకధాటిగా రష్యనుసేనలు పోరాడి జర్మనులను స్తంభింపజేసెను.

తీవ్రయుద్ధం జూలై 1 తేదినుంచి జరుగగలదు

జూలై 1 తేదినాటికి ఇక్కడ యీప్రాంతంలో ఎండాకాలము బాగా ప్రారంభమగును. ఈమధ్య వసంతఋతువులో నల్లుపపలె పొంగి ప్రవహించుచుండిన నదీప్రవాహములు తగ్గి సాధారణ ప్రమాణములోనికి వన్నగిల్లును. అందువల్ల జూలై 1 తేదీనాటికి, యీ సంవత్సరం రష్యాలో జరుగవలసిన యుద్ధం అత్యంతతీవ్రంగా విజృంభించగల దని పూర్తిగ గ్రహింపబడుచున్నది.

రష్యాలోని వాయవ్యరం

ఉచితము

అమెరికన్ న్యూగోల్డు ఏజన్సీని తీసుకొని నెలకు రూ 625/- లు సంపాదించుకొనగలరు. అది ఇండియా అంతటను ప్రఖ్యాతి గాంచినది. కొన దానిగురించి యెట్టి ఉపోద్ఘాతము అవసరములేదు. దానివన్నె శాశ్వతముగా నుండును. ఈ బంగారముతో మీరు అందమైన ఆభరణములను చేయించుకొనవచ్చును దీనివ్యాప్తికి ఒక శాంపిలు సెట్టును పంచిపెట్ట నిశ్చయించుకొంటిమి. ఈ సెట్టులో సిసలైన 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, 2 జతల కొత్తరకపు గాజులు, 2 జతల చెవిపోగులు, రెండు బొంబాయిఫాషన్ ఉంగరములు నుండును. ఏజన్సీదారులు, క్యాటలాగు ఉచితముగా పంపబడును. 2(2-94)

THE NEW GOLD SUPPLY CO. (A. Pt. M.)
Ravi Road, Lahore.

ప్రతివారికి సహజసిద్ధమైన సుఖ విరేచనకారి

మీరు నీరసముగా నున్నారా? ఎల్లప్పుడు అలసటగా నున్నారా? ముక్కోపిగా నున్నారా? ఆకలి మందగించినదా? తలనొప్పిచే బాధపడుచున్నారా? పిత్తము ఉన్నదా? అజీర్తికలదా? చర్మవ్యాధులచే బాధపడుచున్నారా? అట్లనయిచో మీకు మలబద్ధకమువలన బాధపడుచున్నారు. మీకు లిక్సెన్ అవసరము.

లిక్సెన్ కేవలము వనస్పతి సంబంధమైన సుఖ విరేచనకారి. అది పరిశుద్ధమైనది. అందరు సేవింపవచ్చును. లిక్సెన్ మలబద్ధకమును శీఘ్రముగ నివారించును.

LIXEN

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)
క్లయివ్ బిల్డింగ్స్, కలకత్తా.

L3.137.

పోట్లకు, నొప్పులకు

ఇంతకంటె

మంచిమందు లేదు

లిటిల్స్

ఓరియంటల్ బాం

వాడినంతనే బాధతగ్గును.



జమ్ము వెంకటరమణయ్య గారి 'లివర్ క్యూర్' ప్రసిద్ధిగాంచిన వైద్యులు దీనిని వైద్య శాస్త్రములోల్లి నాశ్చర్యకరమైన ఫలితమిచ్చునదిగా శ్లాఘించుచున్నారు.

అందరి శిశువుల పక్ష దొరకనప్పు లేనిచో క్రింది చిరునామకు వ్రాయుడు.

జమ్ము వెంకటరమణయ్య & సన్సు, 1/1, గ్రాండ్ రోడ్డు, సైదాపేట్, మద్రాసు.

ఇంకను: బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగళూరు, తిరుచినాపల్లి విజయనగరములందు కూడ ఆఫీసులు గలవు.

సి.ఆర్.తో కలసి సాంబమూర్తి ప్రచారంచెయ్యడం

రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో చర్చజరుగవలెనని సభ్యుల పట్టుదల

అమలాపురం సమావేశం చర్చల వివరాలు

(మా ప్రత్యేక విలేఖరి)

అమలాపురం, జూన్ 21:—

శ్రీకళా వెంకట్రావుగారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సమావేశాన్ని ముగించేయు సందర్భంతో, తమ ఆహ్వానమును అంగీకరించి వచ్చిన అతిథులకు వందనము లొసంగుచుంటి మని చెప్పుచుండగనే, సభలో కొందరుసభ్యులు, శ్రీ సాంబమూర్తి గారి చర్యవిషయమై రాష్ట్రకాంగ్రెసు సంఘము వారధికార తీర్మానమేదో యొకటి సభవారి ముందుకు వచ్చునని ఆశించుచుంటి మనియు, అట్టితీర్మానము వర్కింగుకమిటీ వారేల ప్రవేశపెట్టలేదనియు ప్రశ్నించిరి.

కార్యదర్శి ప్రత్యుత్తరం

దానికి కార్యదర్శి కళా వెంకట్రావుగారు, శ్రీ సాంబమూర్తిగారిపై డిసిప్లినరీ చర్యతీసికొను విషయములో నియమావళి ప్రకారము అధికారము వర్కింగుకమిటీదే గాని రాష్ట్ర సంఘమునకు అధికారము లేదనిరి. దానిపై మరికొందరుసభ్యులు డిసిప్లినరీ చర్య తీసికొనుట వర్కింగుకమిటీ వారిదైననూ, యిదివరలో రాష్ట్రకాంగ్రెసువారు బెజవాడలో గావించిన తీర్మానమునైన ఈ సభవారు బలపర్చుట కేమి అభ్యంతర మున్నదని సభవారు ప్రశ్నింపగా, అట్లు చేయుట అనవసరమనీ, అందువలన పునరుక్తిదోషము పట్టునని, శ్రీ వెంకట్రావుగారనిరి.

అభిప్రాయం తెలుపుట తప్పా

దానిపై శ్రీ తురగా పురుషోత్తంగారు, కనీసము, దేశమునంతటినీ కలవరపరచుచూ కాంగ్రెసుకు హాని గావించుచున్న శ్రీ రాజగోపాలాచారిగారి యొక్క యూహ వారికి సహాయులుగా ప్రవర్తించుచున్న శ్రీ సాంబమూర్తిగారియొక్క యీ చర్య విషయమై రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారు తమ ప్రతికూలాభిప్రాయమును తెలుపు టవసరమనియూ, అందువలన కనీసము పైనాయకు లిర్వురూ గావించుచున్న ప్రచారమును ఖండించుచూ తీర్మానము ఏల యుపపాదింపరాదని ప్రశ్నించిరి. దానికి శ్రీ కళా వెంకట్రావుగారెట్టి అభ్యంతరమూ యుండలేదనిరి.

శ్రీ కాకుమాను లక్ష్మయ్యగారు మాట్లాడుచూ, యిట్టి విషయములలో రాష్ట్రసంఘమువారు స్పష్టముగా తన అభిప్రాయమును వ్యక్తీకరించి, ఎవరూకూడ అట్టిప్రచారము చేయరాదని శాసించిన, ఎవరికి వారు, యితరులుకూడ యిట్టిప్రచారము ప్రారంభింపవచ్చుననియు, తమ జిల్లాలో ఒకశాసన సభ్యుడట్టి ప్రచారము చేయుచున్నారనియూ అనిరి.

పాయింటు ఆఫ్ ఆర్డరు

దీనిపై శ్రీ తురగా పురుషోత్తంగారు, అధ్యక్షులవారిని పాయింట్ ఆఫ్ ఆర్డరు యివ్వవలసిన దని కోరిరి..

శ్రీ ప్రకాశంగారు పాయింట్ ఆఫ్ ఆర్డరు లిచ్చుచూ, సాంబమూర్తిగారిని రాష్ట్ర వర్కింగుకమిటీవారు సంజాయిషీ అడుగగా వారికమిటీకి ప్రత్యుత్తరమీయకుండా సరాసరి అఖిలభారత వర్కింగ్ కమిటీకి, రాష్ట్రకమిటీకి జూరిస్ డిక్షను లేదని కంప్లెయింటులుచేయుచూ, ఆ కంప్లయింటు నకలుమాత్రము రాష్ట్రకమిటీకి పంపినారనియు, ఈ సందర్భములో, ఈ రాష్ట్ర సంఘమువారు త్వరపడి వారిపై ఏ చర్యయైన తీసికొనిన, ఎడల, తరువాత యొకవేళ అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ వారాకమిటీకి జూరిస్ డిక్షను లేదని నిర్ణయించేఎడల, ఈ రాష్ట్రసంఘమువారి తీర్మానము అసందర్భముగ పరిణమింపవచ్చుననియు, అట్టిసందర్భములో రాష్ట్రసంఘమువారు మే మిదివరలో చేసిన తీర్మానమునే సమర్థించి మళ్ళీ బలపర్చిన యుపయోగముగా యుండుననియు, అంతేకాని, సాంబమూర్తిగారి చర్య అపీలులో యుండగా రాష్ట్రసంఘమువారు త్వరపడి తీర్మానముచేయుట కూడదనిరి.

పేరు సూచింపక తీర్మానం చేయరాదా?

దానిపై శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు, అట్లయిన తీర్మానములో ఎవరి పేరూ ఉదహరింపకుండ, అలహాబాదు తీర్మానమునకు వ్యతిరేక ప్రచారమును ఖండించుచూ ఊరక తీర్మానముచేసిన చాలు ననిరి.

తీర్మానం

శ్రీ తురగా పురుషోత్తంగా రీక్రింది తీర్మానము నుపపాదించిరి.

"అలహాబాదులో జరిగిన అఖిల భారత తీర్మానములకు వ్యతిరేకముగా, శ్రీ మాన్ సి. రాజగోపాచారి ప్రభృతులు దేశములో గావించుచున్న ప్రచారమును ఈ సంఘము వారు ఖండించుచూ, ఈవిషయములో బెజవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీవారు గావించిన తీర్మానము నీసంఘమువారు బలపర్చుచున్నారు." అనే తీర్మానాన్ని ఉపపాదించారు.

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు మాట్లాడుచూ, జిల్లాకాంగ్రెసుసంఘాధ్యక్షులు మున్నగువారుకూడా లేపటినుండి ఎవరికి తోచినరీతిని వారు ప్రచారం ప్రారంభింపవచ్చు ననియూ, అందువలన ఎవరూ యిట్టి ప్రచారములోనికి దిగరాదనికూడ తీర్మానమందుండవలె నని కోరిరి.

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు

అనంతరం శ్రీ మొ. తిరుమలరావుగారు, ఈ విషయంలో భేదాభిప్రాయములకు తావు లేదనిరి. దేశంలో అలహాబాదు సమావేశ తీర్మానాలకు ఎక్కువ వ్యతిరేక భావం లేదనిరి. (మంతెన వెంకట్రాజుగారు- అవులేలేదు.) అలహాబాదు తీర్మానం తరువాత దానికి వ్యతిరేకంగా రాజాజీ ప్రచారం చేశాడు. సాంబమూర్తిగారు కూడా వారితో సంచారం చేశారు. వారిచర్యను మన రాష్ట్ర వర్కింగుకమిటీవారు ఖండిస్తూ తీర్మానం యిదివరకే చేశారు. మనం దానిని బలపర్చినచాలును. ఇపుడు క్రొత్త తీర్మానం అవసరం లేదనిరి.

కాకుమాను లక్ష్మయ్యచౌదరిగా రీపట్టున ఊరకుండ రాదనిరి. అపుడే ఒక కాంగ్రెసు ప్రముఖుడు కంకిపాడులో శిబిరం పెట్టి అక్కడ నిట్టిప్రచారమే సాగిస్తున్నారనిరి.

శ్రీ ప్రకాశంపంతులుగారి జవాబు

శ్రీప్రకాశంపంతులు గారు మాట్లాడుచూ నివరకు సాంబమూర్తిగారు నేను ప్రచారం చేయనే లేదంటే పై కాంగ్రెసు కమిటీవారు ఏమి చేస్తారోకూడా మనం ఓటికట్టి చూడవలెననిరి. అనేక విషయాలలో అ. భా. కాంగ్రెసు కమిటీ వారికి పంపిన ఫిర్యాదులుకూడా అడుగున పడిపోయాయి. ఈ సంగతులు అనుభవించినవాడను నాకు తెలియును గాని మీకు తెలియవు. ప్రస్తుతం సాంబమూర్తిగారి ప్రచారంవిషయం సందేహంగా ఉన్నది. కనుక వారిపేరు తీసివేయవలె ననిరి.

ప్రశ్న:—సాంబమూర్తిగారు ప్రచారం చేస్తున్నారే.

ప్రకాశంగారు:—తాను చేయడంలేదంటారేమో వారు.

ప్రశ్న:—వారలా అంటే రాజగోపాలాచారిగారి ప్రచారం అంతా చేస్తూ, గాంధీగారి వాక్యాలను ఉల్లేఖిస్తూ తాను గాంధీగారు చెప్పిన విషయాలే కాని వేరు విషయాలు చెప్పలేదంటున్నట్లు గానే ఉంటుంది. సాంబమూర్తిగారి పేరు వదలివేస్తే, రాజగోపాలాచారిగారి పేరుకూడా వదలివేయవలసినదే.

పత్రికలరిపోర్టులపై ఆధారపడకూడదు

ప్రకాశంగారు:— పత్రికల రిపోర్టు మీద ఆధారపడి మనం చర్యదీసికోకూడదు. ఈ పత్రికలవాళ్లు వారిష్టంవచ్చినట్లు వ్రాస్తూయుంటారు. వారి వ్రాతలనుబట్టి మనం నిర్ణయానికి రాకూడదు.

వే. కూర్మయ్యగారు:— అయితే బెజవాడలో రాష్ట్ర వర్కింగుకమిటీవారు రాజాజీ చర్యను, సాంబమూర్తిగారి చర్యను ఖండిస్తూ, తీర్మానం చేసినపుడు ఆవిధంగా వారు తమ్ము కమిటుచేసికొనినపుడు, ఏరిపోర్టులనుబట్టి ఆలాచేసిరి? వారికి పత్రికలలో రిపోర్టులుతప్ప వేరే ఆధారములు కలవా?

ప్రకాశంగారు:—కమిటీవారు సాంబమూర్తిగారు రాజగోపాలాచారిగారితో కలసి తిరుగుటను ఖండించారు గాని, వారు ప్రచారంచేశారనికాదు. మీ తీర్మానము ప్రకారం ప్రచారం చేశారని కూడా ఖండిస్తున్నారు. భేద మిది.

బిక్కిన వెంకటరత్నంగారు ఎవరిపేరు లేకుండా తీసివేయాలని సవరణ ప్రతిపాదించారు.

శ్రీ కాకుమాను లక్ష్మయ్యగారు సాంబమూర్తిగారిపే రుండితీరవలన్నారు.

ప్రకాశంగారు, తాను సాంబమూర్తిగారి పేరు యిప్పట్లో చేర్చడానికి వల్లకాదని నిర్ణయించినతరువాత ఎవరూ ఆ పేరు చేర్చమని అనులుకు తేవీల్లేదనీ, తాము అధ్యక్షులుగా ఉన్నకాలంలో నియమంప్రకారం పోవాలిగాని, ఎవరియిష్టంవచ్చినట్లు వారిని పోనివ్వమనీ అన్నారు.

అధ్యక్షునిపై ఆరోపణ

దీనికి శ్రీ లక్ష్మయ్యచౌదరిగారు, మీరు, మన సాంబమూర్తిగారు కదా అనే అభిమానంతో వారిపేరు తీసివేయా లని కోరుచున్నారు అని అర్థము చేసికొనవలసి వచ్చుచున్న దనిరి.

దీనిపైని శ్రీ కళా వెంకట్రావుగారు తీవ్ర అసమ్మతి తెల్పుచూ, శ్రీ లక్ష్మయ్యచౌదరిగారు గావించిన ఆరోపణ మిసుల అన్యాయ మనియు, తాను ఇతరులు, శ్రీ సాంబమూర్తిగారిపద్దు20ఏండ్లురాజకీయ శిష్యత్వం చేసినా, వారితో ఎన్నిసంబంధబాంధవ్యాలుండినా, ధర్మమునకు విధికి కట్టుపడి వర్కింగుసంకమిటీవారు వ్యవహరించుచున్నపుడు లక్ష్మయ్యగారట్లనుటచే తీవ్రమను అన్యాయము చేసిరనిరి.

శ్రీ ప్రకాశం పంతులు గారుకూడ సభ్యులు మాట్లాడుటకితి హద్దున్నదనియు, శ్రీ లక్ష్మయ్యగారు తమ మాటల నుపసంహరించుకోవలసినదనీ కోరిరి.

తర్వాత శ్రీ దండు నారాయణరాజు గారు "వాక్స్వాతంత్ర్యము పేరిట చేయుచున్న ప్రచారము" అను మాటలు చేర్చవలెనని సవరణ యుపపాదించిరి. కాని అధ్యక్షుని కోరికపై అన్ని సవరణలు ఉపసంహరించుకొనబడెను. తీర్మానం ఓటునకు పెట్టగా, శ్రీ తిరుమలరావు, క్రొవ్విడి లింగరాజుగార్లు మాత్రము వ్యతిరేకంగా ఓటిచ్చిరి. కొంతమంది సభ్యులు తటస్థులుగా నుండిరి. తీర్మానం అంగీకరింపబడెను.

వందనసమర్పణ

అనంతరం శ్రీ కళా వెంకట్రావుగారు తమ ఆహ్వానం అంగీకరించి, అనేక ప్రయాణశ్రమల కోర్చి వచ్చినందులకు కృతజ్ఞతలు దెల్పిరి. అనంతరము ఛాయాపటము తీయబడెను.

ప॥ గో॥ జిల్లా బోర్డు

శ్రీ వెంకన్నగారు ఉపాధ్యక్షులుగ ఎన్నుకోబడిరి

ఏలూరు, జూన్ 21:—

ప॥ గోదావరిజిల్లా ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక నిన్న మధ్యాహ్నము బోర్డు భవనమందు శ్రీ మూల్పూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగెను. ఉపాధ్యక్షులుగా, బోర్డు హరిజన సభ్యులలో నొకరైన శ్రీ గొట్టుముక్కల వెంకన్న ఎం. ఎల్. ఏ. గారే ఏకగ్రీవముగ ఎన్నుకొనబడిరి.

వారి నభినందించుటకు నిన్న సాయంకాలం వెన్నవల్లి వారిపేటలో శ్రీ బి. ఎస్. మూర్తిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను. సభయందు శ్రీ ఎస్. జి. రంగాగారు॥ శ్రీ మూల్పూరి రంగయ్యగారు మున్నగువారు మాట్లాడిరి. (స్వ. వి.)

తిరుపతి దేవస్థానం కమిటీ

వి. రఘునాథరెడ్డిగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడుట

తిరుపతి, జూన్ 23:—

నిన్నటిరోజున దేవస్థానంకమిటీ మీటింగు జరిగినది. నూతనసభ్యులగు శ్రీ జాగర్లమూడి కుప్పస్వామి చౌదరిగారు, దివాన్ బహదూర్ సి. దైవశిఖామణి మొదలియార్ గారు హాజరైరి. వీరిరువర్లున్నూ దివాన్ బహదూర్ యం. రామకృష్ణారెడ్డి యం. యల్. సి., రావుబహదూర్ వి. రఘునాథరెడ్డిగారు రావుసాహేబు సి. బాలసుబ్రహ్మణ్యయుడుగారు (సభ్యులు) హాజరైరి.

రావుబహదూర్ వి. రఘునాథరెడ్డిగారు కమిటీకి అధ్యక్షులుగా ఏకగ్రీవముగ ఎన్నుకోబడిరి. హాజరుకాని సభ్యులు శ్రీ టి. సి. శ్రీనివాసయ్యంగార్, శ్రీ మహంతు ప్రయాగ్ దాస్ జీగారు. (స్వ. వి.)

అంతర్వేదిలో దోపిడి

అమలాపురం, జూను 18:—

నాలుగుదినములక్రితం నూరుమంది చేపలపట్టువారు అంతర్వేదిలో కొన్ని ఇండ్లు బాటికొట్టి 108 బస్తాల పట్లను తీసికొనిపోయిరి. పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు జి. గోపాలరావుగారు అచ్చటికి వెళ్ళి 68 మందిని అరెస్టుచేసి కొన్ని ధాన్యం బస్తాలు పట్టుకొనిరి. (స్వ. వి.)

"త్యాగాఖండ పుణ్యపూజా మహాయజ్ఞము"

కడప, జూను 17:—

ఈ నెల 29 వెందలు జూలై 1 వరకుపాకడపకు ఆరమైలుదూరమున నుండు కందూరి వీరనారసింహస్వామి వారి మఠమునకు భక్తజనుల సాహాయ్యమున మాకం సుబ్బయ్యశెట్టి గారిచే అనవరత అఖండభిజనలు సంకీర్తనలు, వేదాన్తవిచారములు, అఖిలవర్ణములవారికి నిరతాన్నదానమును జరుపబడును. (ఒ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 24:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్‌పప్పు ఆపీసురకం	44-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	90-0-0
ఎక్సు సెల్లర్	95-0-0
తెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-10-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ్వరకం	135-0-0

చక్కెర

స్యాకీ యస్. యఫ్. ఓ. ఆర్. నెల్లికుప్పం	32-2-6
మదరాసు ధర	34-2-9
"సామర్లకోట"	36-12-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 24:—12-30 గం॥

సవరను 1-కి	(టోకుధర)	37-10-0
సవరను 1-కి	(చిల్లరధర)	37-12-0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి	(రెడి)	49-2-0
గోల్డుమూసా తులము 1-కి		48-10-0
సీమెండి తులము 100-కి	(రెడి)	84-0-0
వెండి ,,	(వాయిదా)	83-0-0
వెండి తులం 1-కి		0-14-0

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూన్ 24:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	17-10-0
64/2 కనుక చలవరకం	18-8-9
84/2 నిప్పాన్ చలవరకం	—

జపాను రయాన్ నూలు (సింగలు)

(10 పౌనుల కట్ట)	150 (ఏ)
ఫూజి 34-8-0 (150 నెం. 1)	జోతి 34-8-0
2/150 స్టార్ ఎలిపెంటు (10 పౌనులు)	44-0-0
2/120 సెమలి	60-0-0
2/120 స్టార్ ఎలిపెంటు	58-0-0

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

మధురమిల్లు నూను 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	9-15-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	7-10-6
60 నెం (5 పౌనులు) బూడిదెరంగు	11-5-0
80 నెం (5 పౌనులు)	11-5-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	9-13-0
40 నెం రంగనిలాస్ (10 పౌ)	15-3-0
40 నెం కామధేను (10 పౌను)	15-3-6
50 నెల పయనీరు (5 పౌ)	11-5-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	15-4-0
80 నెం.	14-8-0
100 నెం. పయనీరు ,,	19-0-0
,, ఇతరరకాలు ,,	17-0-0
28 నెం (10 పౌ)	12-9-0
30 నెం ,,	12-11-0
32 నెం ,,	13-0-0

విదేశ ధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 23:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్‌మారకము

లండను, జూన్ 23:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	3½% పౌ 64/-	64/-
కాన్‌సోల్సు	2½% 82 3/8	82-3/8
న్యూఇయర్సులోను	3½ 107-3/8	107-3/8
యుద్ధపత్రములు	3½ 105/-	105/-
ఫుండింగులోన్	4% 115-1/16	115/-
విక్టరీబాండ్లు	4% 114-1/2	114-1/2
చార్టర్డు బ్యా॥ ఐ. ఎ. & సి,	7-1/4	7/-
ఈస్టరను బ్యాంకు	పౌ 4-1/4	4-1/4
హాంగ్ కాంగ్ బ్యాంకు బ్యాంకు	58/-	57/-
నేమనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	28¼	28¼

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూన్ 23:—

టంకశాలబంగారు తయారు తు 1-కి	49-7-0
మొదటి వాయిదా (డ్యూటితో)	49-5-0
రెండవ వాయిదా ,,	
వెండి 100 తులములకు తయారు	84-8-0
మొదటి వాయిదా (డ్యూటితో)	83-0-0
సవరను 1-కి	37-10-0

ఎప్పటికప్పుడు హాజరు ½% వడ్డీ

ఈ మీ దేశములో సుమారు పదిలక్షల ఎకరములలో పెరిగినది; మీ దేశీయులు దాదాపు పదిలక్షలమంది కాయకష్టముతో పండించి తయారుచేసినది! టీ నిజముగా స్వదేశీ వస్తువు. ఇప్పుడు టీ ఈ విశాల దేశములో నివసించు అనేక కోట్లమందికి - యువకులకు వృద్ధులకు, శ్రీమంతులకు, పేదలకు, అందరికిని-సర్వసామాన్యమయిన పానీయమయినది. మీ జాతీయ పానీయమును విడువక త్రాగుచుండుడు.

శుద్ధమయిన వేడినీరు. కొంచెము వేడిచేసిన శుద్ధమయిన పాత్ర. ఒక స్పూన్ టీ యొక్కక్కరికిన్ని మెత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి బాగుగా మరుగుచున్న నీటిని వేయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టీ

సర్వసామాన్య పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK144 V

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది
నేదదీర్చును

జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ కరల్

LTK 328

బొంబాయి ప్రత్తి ధరలు

బొంబాయి, జూన్ 23:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	198 0 0
ఉమ్రా	(జూలై)	171 4 0
బెంగాల్	(జూలై)	167 0-0
బ్రోచ్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	203 0 0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	196-8-0

మూడిధర నిలుకడతో ప్రారంభమై కొద్దిగా హెచ్చి లాభనిర్ణయంవల్ల మందగించెను. తరువాత ధర ముగింపువేళకు తక్కువలో నిలుకడతో నుండెను.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేయము. గంటలో వీర్యమును గట్టివరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు ఇ. 5, శాస్త్రిలలం సెంటెడ్ క్రీమ్ రు. 3 పీపా (పైశ్రాతము)

Dr. A. S. Murthy, Chicacole.



లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు వ॥ గోదావరి.

బలము క్షీణించుచున్నది

మలేరియా జ్వరపీడితులు దుర్బలులగుటచే ఏ ఆహారమును సహించలేరు.

జ్వరము మిమ్ముల నెందుకు నిశ్శక్తులుగా జేయును? జ్వరపు విషము రక్తములో కలిసి, నరస్నాయులలో ప్రవేశించి మీ సకల అవయవములను బలహీనముగా సేయునని డాక్టర్లు చెప్పుదురు.

కడుపు ఈ భాగమును తప్పించుకొనజాలదు జీర్ణశక్తి తగ్గుటచేత కడుపునకు శ్రమ గలుగును. మరి లేయా జ్వరపీడితులు ఏ ఆహారమున తినజాలరు.

అలసిన దేహమునకు తగు ఆహారము అవసరము. హార్లిక్స్ ఇట్టి ఆహారము. జీర్ణశక్తి ఏలాటి హాని గలుగకయే, సులభముగా జీర్ణమై అలసిన నరస్నాయులకు పటత్వమును చేకూర్చి రోగమును పూర్తిగా నిర్మూలించును. తేర్గడ కాలమునత్గ్గించును

హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములను చేకూర్చును



పని,
ఆటలవల్ల
నీరసిస్తున్న సత్తువను
పునరుజ్జీవింప జేయగలదు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాఫీస్, నేలం.

MNCK-II T6

"పల్నాటి పౌరుషము"

(నాటిక) అశోకవనము; రాయదాసు; కురంగి (కావ్య) ఒక్కొక్కటి 10 అ. పుస్తకాలలో! కావ్యకర్తృత్వమాధుర్యముచే సామాన్యులనుగూడ మెప్పించువాడు కవి. (సరస్వతీపుత్రుల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

నగరంలో ఖాళీస్థలాలు

ఆహారపదార్థములను పండింప ఉపయోగింపవలెను

మద్రాసు కార్పొరేషను తీర్మానం

మదరాసు, జూన్ 24:—

మదరాసు నగరంలో ఖాళీగాయున్న కార్పొరేషను జాగా లన్నింటిలో కూరగాయలు పండించాలని కోరు తీర్మానము నిన్న సాయంకాలం కార్పొరేషను ప్రత్యేక సమావేశమునందు తీర్మానించబడెను.

బొంబాయి మేయరుకు సన్మానం

బొంబాయి మేయరు యూసఫ్ మెహరాలీ గారు జులయి 5 వ తేదీన యీ నగరం వచ్చునపుడు సన్మానపత్ర మిచ్చు విషయం వచ్చేసభలో చర్చించుట కంగీకరించబడెను.

ఆహారపదార్థాలపంటకు ఖాళీస్థలాలు

"మనదేశంలో తినుబండి పదార్థములు ఎక్కువ పండించుకోవలసిన అవసరంవుంటకనుక పార్కులు, స్కూలు జాగాలు, ఆటస్థలములందు కూరగాయలు పండించే ఏర్పాటు కమిషనరుగారు చేయవలెను." అను తీర్మానమును ఆల్బర్టు జేసుదాసుగారు ప్రతిపాదించగా, డి. కె. కన్నప్పరుగారు బలపరచిరి.

"మదరాసు దరిలో నున్న ఖాళీస్థలములందు గూడ ప్రభుత్వంవారు యిట్లే కూరగాయలను నగరవాసులకొరకు పండించాలని కోరుచున్నాము." అను తీర్మానమును టి. నంగల్వరాయన్ గారు ప్రతిపాదించిరి. కొందరు సభ్యులు బలపరచిన మీద్దట పవరు గోగూడ తీర్మాన మంగీకరించబడెను.

మైలాపూరు వెస్టర్న్ సెక్షన్ ఏరియా పవుస్ ప్లానింగు రినైజుడు స్కీము అంగీకరించబడెను.

రెండు హిల్సునుండి కీల్పాకువరకు కాల్వ కొడ్డువున్న తాటిచెట్లు కల్లు గీతకు సుత్రియుచ్చుటకు అంగీకరించబడెను. 1922 నుండి యీపని జరుగలేదు.

కార్పొరేషను ఇంజనీయరు

కార్పొరేషను ఇంజనీరుగా బి. గణేశయ్యరును ఉద్యోగమునుండి తీసివేయుచు సభ్యత్వంవారు గావించిన ఉత్తరువు యిపుడు చర్చింపరాదని దామోదరం నాయుడుగారు ప్రతిపాదించిరి. ఈవిషయం రహస్యంగా నెంచబడెనని మేయరు దలిపెను. ప్రతిపాదన అంగీకరించబడెను. వాటరువర్క్సు ఇంజనీయరు మూసస్వామిఆచారిగారు, గణేశయ్యరుగారిస్థానే 750-25-1000 జీతంమీద నియమించుటకు తీర్మానించబడెను.

వాటరువర్క్సు ఇంజనీయరు

వాటరువర్క్సు ఇంజనీరు పదవి ఖాళీ అయినందున రూ 500-50/2-800 కాయలకు 75 జీతంపై ఒకరిని నియమించుటకు అడ్వర్టయిజు చేయాలని ఎం. దామోదరం నాయుడుగారు తీర్మానం ప్రతిపాదించిరి. పూండి స్కీము కాగానే సుమారు కోటి రూపాయల ఖర్చుగల వాల్లు స్కీములు అమలు జరపాలి. కావున, జీతం 750 చొ॥ వి యిస్తే రూ పాయలకు మించకుండా ఉండేటట్లు నిర్ణయించాలి, ప్రభుత్వంవారు నిబంధనలు ఆ ప్రకారం మార్చవలెనని కోరుచు దామోదరం నాయుడుగారు మరో తీర్మానం ప్రతిపాదించిరి. కె వెంకటస్వామినాయుడుగారు జీతం అభివృద్ధికి ప్రతికూలంగా మాట్లాడిరి. డా॥ యు. కృష్ణరావు, బి. జగన్నాథదాసు, తియబాల్డుగార్లు చర్చలో పాల్గొనిరి. తరువాత వాటరువర్క్సు ఇంజనీరు పదవికి 1000 మించకుండా జీతంతో క్రొత్తవారిని నియమించుటకు అడ్వర్టైజుమెంటు చేయాలని కోరుచు రెండు భాగాలుగా తీర్మానించబడెను. ఎక్కువ జీతం గూర్చిన సవరణ ఓటునకు పెట్టగా 13 గురు అనుకూలంగా, 8 గురు ప్రతికూలంగా మాట్లాడిరి. సభ తిరిగి 30 తేదీ జరుగును.

కొల్హాపూరురీజెన్సీసంఘం

రీజెంటుగ మహారాణిగారి నియామకం

ఢిల్లీ, జూన్ 23:—

ఇండియా దొరతనమువారి రీతిగా ఒక ప్రకటన చేశారు.

"కొల్హాపూరు మహారాజు మైనరుగా వున్నందున వీరికి మైనారిటీ వదిలేవరకు ఈ సంస్థానమును ఒక రీజెన్సీసంఘమువారు పరిపాలించవలెనని రాజప్రతినిధి నిశ్చయించాడు. కొల్హాపూరు పెద్దమహారాణి తారాబాయి సాహెబాగారు రీజెంటుగాను రీజెన్సీ సంఘమునకు అధ్యక్షురాలుగాను వుండవలెనని రాజప్రతినిధి కోరాడు. అందుకు మహారాణిగా రంగీకరించారు. 1942 జూలై 14 వ తేదీని మహారాణీగారు రీజెంటు అధికారమును స్వీకరిస్తారు. ఆ తేదీనుంచే రీజెన్సీ సంఘము పరిపాలనకూడా ప్రారంభ మవుతుంది.

పరికరాలను స్వాధీనపరుచుకొనడం

ఎ. ఐ. సి. సి. కార్యాలయంసోదా — కృపాళినిగారి తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, జూను 23:—

భారత కాంగ్రెసు సంఘము ప్రధాన కార్యదర్శి ఆచార్య జే. బి. కృపాలనీగారీలాను ఒక ప్రకటన చేశారు:—

ఇటీవల అలహాబాదులో భారతకాంగ్రెసు సంఘసభలో ఆమోదించబడిన రెండుతీర్మానములను నిషేధించడంతో తృప్తిపడక వాటిని ప్రకటించనూడదనే దనే రతు రిధిస్తూ. యిపుడు మరి యొక పుత్తరువును చేశారు. భారత కాంగ్రెసు కార్యాలయమును పోలీసువారు మొదటి పుత్తరువుమీద ఆధారపడే సోదా చేశారు. ఆ పుత్తరువువల్ల ఆ తీర్మానాలను వార్తాపత్రికలలో ప్రకటించుటకు మాత్రమే అభ్యంతరము కలుగుతుంది గాని భారత కాంగ్రెసు సంఘముల సభలలో వాటినిగురించి చర్చించుటకు మన్నూ భారత కాంగ్రెసు కార్యాలయమువారు ఆ తీర్మానాల ప్రతులను పంచిపెట్టుటకున్నూ అభ్యంతరము కలుగదని పోలీసువారు భారత కాంగ్రెసు కార్యాలయమును సోదాచేసినతరువాత నేను ప్రకటించాను. తమ మొదటి ఉత్తరువులో ఉన్న లోపమును తొలగించుటకు ఇండియా దొరతనమువారి ప్పుడీ రెండవ ఉత్తరువును చేశారనుకుంటాను. పోలీసువారు అన్యాయముగా భారతకాంగ్రెసుకార్యాలయములోని మెషీనులను రికార్డులను తీసుకొనిపోయారు. వాటి నిప్పటికీ వారియ్యనేలేదు.

యిది వైమెట్టే

పోలీసువారు భారతకాంగ్రెసు కార్యాలయమును సోదాచేయుటనుగురించి లండను పార్లమెంటులో కొందరు సభ్యులు ప్రశ్నించారు. "నిషేధించబడినతీర్మానములలో ఒకదాని ప్రతులనుమాత్రమే పోలీసువారు తీసుకొనిపోయారు" అని ఇండియామంత్రి అమెరీగారు చెప్పారని ప్రకటించబడెను. ఇండియాలో అమెరీగారి తాబేదారులు అమెరీగారికి నిజమును తెలుపలేదా? కొంతవరకు నిషేధించబడిన తీర్మానములతో యేవిధమైన సంబంధముకూడా లేనిరికార్డులను మెషీనులను తీసుకొనిపోవుటలో ఇండియాలోని నయే జెట్టింట్లు నిరంకుశ చట్టముయొక్క పరిమితినికూడా అతిక్రమించారని పార్లమెంటు సభలో ఒప్పుకొనుటకు అమెరీగారికి ముఖముచెల్లలేదా? అధికారులు ఒకసారి ఒకపొరబాటు చేసినతరువాత దానిని సవరించుకొన్నయెడల సర్వజ్ఞసింగనాదులతో కూడిన ఇండియా ప్రభుత్వమువారు కూడా గోపాలను చేస్తూనేవుంటారు. వారు న్యాయశాస్త్రమునకును నీతిశాస్త్రమునకును విరుద్ధముగా పనిచేయుటసంభవమే అనే అభిప్రాయము ప్రజలలో కలుగుతుందన్న కారణమువల్ల వారు తమ తప్పులను సవరించుకోరన్న విషయము మాకనుభవసిద్ధమయినదే. నేనువ్రాసిన వ్యాసములను కొన్నిటినికూడా పోలీసువారు తీసుకొని పోయారు. దానిలో ఒకవ్యాసమును వారిప్పుడు మా కార్యాలయమునకు మళ్లీ పంపించారని నాకు తెలిసింది. ఇది హానికరమనుకొనదగినదా రిప్పుడు తెలుసుకోగలిగారు కాబోలు. అయితే వారు తక్కిన వ్యాసములను మెషీనులనుకూడా యెందుకింకా పంపలేదు? దీనికి అధికారులు జవాబుచెప్పవలెను. వారు జవాబు చెబుతారన్న ఆశ నాకు లేదులెండి.

సర్ షణ్ముఖంశెట్టిగారి రాజీనామా

కె. సి. మహేంద్రగారి నియామకము

ఢిల్లీ, జూను 23:—

అమెరికాలో ఇండియన్ పర్చేజింగు మిషనుకు సర్ షణ్ముఖంశెట్టిగారు ప్రధానాధికారిగా వున్నారు. వ్యక్తిసంబంధములైన కారణాలవల్ల శెట్టిగారి రీతదనికి రాజీనామా యిచ్చారు. అందుకు విచారిస్తూ ఇండియా దొరతనమువారు శెట్టిగారి రాజీనామా అంగీకరించారు. శెట్టిగారు అమెరికాలో చేసిన అమూల్యమైన సేవను దొరతనమువారు ప్రశంసించారు.

కలకత్తాలో మార్టిను కంపెనీలో పనిచేస్తున్న కె. సి. మహేంద్రగారిని ఇండియా దొరతనమువారు అమెరికాలో సర్ షణ్ముఖంగారికి బదులుగా ఇండియను పర్చేజింగు మిషనుకు ప్రధానాధికారిగా నియమించారు. జూలై నెలారంభములోనే మహేంద్రగారు ఇండియానుంచి అమెరికా వెళతారు.

రాజేంద్రప్రసాదగారు

పాట్నా, జూన్ 23:—

రాజేంద్రప్రసాదుగారు నిన్నరాత్రి పాట్నానుంచి వార్ధాకు బయలుదేరి వెళ్లారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

బి. ఎ. డిగ్రి పరీక్ష ఫలితాలు

గుంటూరు, జూన్ 23:—

ఈ సంవత్సరం జరిగిన బి. ఎ. డిగ్రి పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి నెంబర్లు ఈ దిగువ ప్రకటింపబడినవి:

బి. ఎ. డిగ్రిపరీక్ష

మూడవపార్టు—(గ్రూప్ 1)

మాథమాటిక్సు

మొదటి తరగతి:—6 14 123 130 138 305 318 379 385 486 489.

రెండవ తరగతి:—2 132 134 138 317 323 380 382 387 480 483 487.

మూడవ తరగతి:—4 7 10 11 12 18 17 19 20 21 23 26 27 29 51 32 122 124 125 126 127 129 135 137 142 302 303 306 307 308 310 311 312 314 315 316 319 320 322 378 383 384 386 390 391 413 479 482 484 490 493 494 567

గ్రూప్ (2 ఎ) ఫిజిక్స్ మాథమాటిక్సు లేక, కెమిస్ట్రి

మొదటి తరగతి:—496 498.

రెండవ తరగతి:—146 154.

మూడవ తరగతి:—144 145 147 149 151 153 155 156 159 160 and 499.

గ్రూప్ (2 బి) కెమిస్ట్రి ఫిజిక్సు

మొదటి తరగతి:—502 and 517.

రెండవతరగతి:—501 and 508.

మూడవ తరగతి:—415 505 509 511 513 521 522 and 569.

గ్రూప్ (3 ఎ) ఫిలాసఫి

మొదటి తరగతి:—392.

రెండవ తరగతి:—163 and 170.

మూడవ తరగతి:—36 37 38 39 164 165 166 167 169 171 172 174 175 176 and 177.

గ్రూపు (3 బి) ఫిలాసఫి

ఎవరూ ప్యాసు కాలేదు.

గ్రూప్ (4) హిస్టరి

మొదటి తరగతి:—47 52 182 and 184

రెండవ తరగతి:—42 57 185 186 192 193 324 and 523.

మూడవ తరగతి:—41 43 44 45 46 48 49 50 51 53 181 183 187 189 191 195 196 325 and 524.

గ్రూప్ (5) హిస్టరీ ఎకనామిక్సు

మొదటి తరగతి:—207 393.

రెండవ తరగతి:—58 67 79 91 211 217 221 228 347 399 400 401 402 426 433 434 438 532.

మూడవ తరగతి:—59 60 61 63 65 68 69 70 71 72 73 74 77 78 80 81 82 83 84 86 89 93 94 197 198 199 200 203 205 206 208 210 212 213 214 215 216 218 223 225 226 227 229 231 232 233 235 237 242 244 245 247 326 327 328 329 330 331 332 336 337 338 339 340 341 342 343 348 351 352 353 393 394 395 397 398 404 417 418 419 420 421 422 423 425 427 428 429 430 431 432 435 436 437 439 440 446 449 450 452 525 526 527 528 530 533 534 536 537 539 571 572 574.

గ్రూప్ (6) లాంగ్వేజెస్

మొదటి క్లాస్:—575.

రెండవ క్లాస్:—99 355 453 545.

మూడవ క్లాస్:—97 98 100 102 108 248 250 251 252 253 254 255 259 260 261 354 405 543 544 546 547.

గ్రూప్ (7) సంగీతం

మూడవ క్లాస్:—455.

345 నెం అభ్యర్థి పరీక్ష ఫలితము ప్రకటన నిలుపబడినది.

బి. ఎస్. సి. పరీక్ష

రెండవ పార్టు

మొదటి తరగతి:—25 64 72 73 75 133 135 153 227.

రెండవ తరగతి:—8 8 12 13 16 17 21 23 26 62 68 74 114 131 134 141 150 152 208 209 224.

మూడవ తరగతి:—4 6 7 9 11 14 18 19 20 22 24 60 61 66 67 70 76 117 123 124 125 127 132 136 137 138 139 142 211 217 222 223.

పార్టు (2) ఎ-లో ప్యాస్ అయినవారు 10 15 27 140 151 154 225.

పార్టు 2 బి లో పాస్ అయినవారు 2 63 69 78 80 115 119 121 122 130 144 146 149 156 158 159 219 226 255

ఎవార్సు విద్యార్థులకు జరిపిన సప్లిమెంటరి మెట్రిక్యులేషను పరీక్ష.

మూడవ తరగతి:—94 95.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూన్ 23:—

ఎ. రామని నాయరుగారు, సూపర్నెంటు, చీఫ్ సెక్రటరీవద్ద అసిస్టెంటు సెక్రటరీగా అచ్చున్నిమీనన్ గారి స్థానే నియమింపబడిరి.

హెచ్. ఆర్. స్వామి రావుగారు, ఉత్తరఆర్కాడు జిల్లాబోర్డు ఇంజనీయరుగా నియమింపబడిరి.

లిబియా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

విమాన దళములను మూడురోజులు చాలా నైపుణ్యముతో పోరాడిరి. కాని, సైన్సు బ్రిడ్జివద్ద కొన్ని ప్రదేశములను మనము వదలిపోవలసివచ్చెను. ఇందువల్ల శత్రువు మన సయిన్యములనుండి భేదించుకొని తీరము చేరగలిగెను. గజాలాదక్షిణమున మన రెండు డివిజనులను జనరల్ రిచీ చాల తెలివితేటలతో ఉపసంహరించుటవలన నవి ప్రధానసైన్యము నుండి వేరుకాకుండ నుండెను. నాల్గురోజుల పర్యంతము శత్రుసైన్యములను, విమానదళములను మనమాపగలిగితిమి. కాని 17 తేదీన జనరల్ రిచీ తన సైన్యములను ఎల్. ఎడాము ఎల్. డూడా-సిడిరీఘా ప్రాంతమునకు ఉపసంహరించుకొన నిశ్చయించెను. టోబ్రూకులో తగినంతమందిసైనికుల నుంచి ఆయన తన సేనలను సరిహద్దునైపున కేంద్రీకరించెను.

టోబ్రూకును శత్రువులు ముట్టడించిరను వార్తతో జనరల్ ఆచిన్ లెక్కు నివేదకముగిసెను.

భూమిమీదను, విమానములమీదను బ్రిటిషు సేనలకు సహాయముగా క్రొత్తసేనలు విశేషముగా దిగుచున్నవని ఆట్లీగారు చెప్పిరి.

మధ్యధరాలో లాభనష్టములు

మధ్యధరాసముద్ర యుద్ధములలో కలిగిన లాభనష్టములను తరువాత ఆట్లీగారు వివరించిరి. బ్రిటిషువారికి ఒక తేలికపారు, క్రూయిజరు, నాల్గు డిస్ట్రాయర్లు, కాపలాగా వెళ్లిన రెండునావలు, 80 విమానములు నష్టమయ్యెను. శత్రువులకు ఒక యుద్ధనావ, 8 అంగుళముల పిరంగి గల ఒక క్రూయిజరు, 2 డిస్ట్రాయర్లు, ఒక యూబోటు, అధమపక్షము 65 విమానములు నష్టమయ్యెను.

పతనవార్త

ఆచిన్ లెక్ నివేదక అందిన తర్వాత, టోబ్రూక్ పడిపోయెనను వార్త చేరెనని ఆట్లీగారు సభవారికి తెలిపిరి. టోబ్రూక్ పై దాడి జూను 20 తేదీన ప్రారంభమయ్యెను. మొదట శత్రువులు విమానములనుండి గొప్పబాంబులు గావించిరి. తర్వాత పదాతిదళములు దుర్గమీదికి వచ్చెను. ఈవిధముగా వారు ఘోరమగు బాంబులు చేసి మన రక్షణశ్రేణులను భేదించిరి. భేదించిన రక్షణ శ్రేణులగుండ శత్రు టాంకులు లారీలు ప్రవేశించెను. మన టాంకులు చాల యెక్కువగా నష్టమయ్యెను. స్థితిగతులుత్వరగా అధ్వాన్నమయ్యెను అనిఆట్లీగారు చెప్పిరి.

ఫ్రెంచి ఉత్తరఆఫ్రికానుండి సప్లయిలు

కామన్సుసభలో ఫుట్ గారు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

నాకు తెలిసినంతవరకు జనరల్ రోమెలుకు సప్లయిలు ఫ్రాంసునుండి వెళ్లుటలేదు. ఫ్రెంచి ఉత్తరఆఫ్రికాలో తయారైన వస్తువులు లిబియాకు వెళ్లుచున్నవని తెలిసినది. అక్షరాజ్యము లనేకసారులు ఫ్రెంచిసముద్రము నుపయోగించుకొనిరి. వివరములు తెలుపుట ప్రజాక్షేమమునకు భంగకరము. ఫ్రెంచి ఉత్తరఆఫ్రికాకు అమెరికానుండి సప్లయిలు ఎందుకు పంపబడుచున్నవో తెలుపవలసిన దని కోరగా ఫుట్ గారు రిట్లు చెప్పిరి:—

అమెరికా సం॥ రా॥ లనుండి ఫ్రెంచి ఉత్తరఆఫ్రికాకు సప్లయిలు పంపుట ఫిబ్రవరి మధ్యభాగమునుండియు ఆగిపోయెను. కాని మరల ఈ సరుకులు పంపుటకు అమెరికా సంయుక్తరాష్ట్రాలవారు అంగీకరించిరి. ప్రధానిచర్చిలుగారు జులై 2 తేదీన తెలిపియుండిన కారణములవల్ల మనము గూడ అమెరికావారి విధానము నామోదించితిమి.

స్వతంత్ర ఫ్రెంచికాలనీలకు సరుకులు పంపవలెననియు, ఫీచీక్రిందనున్న కాలనీలకు సరుకులు పంపరాదనియు కాన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు ఆర్థర్ మోప్సన్ గారు సూచించిరి.

ఇట్టివి దక్షణచేయుటకు వీలులేదు. ప్రత్యేకోద్దేశ్యములకై ఈసరకులను పంపుచున్నారు అని ఫుట్ గారు చెప్పిరి.

అమెరికాఅధికారులు మెచ్చరికతోనున్నారు

షిన్ వెల్ గారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఫుట్ గారిట్లు చెప్పిరి:—

ఈ సరకు లెక్కడికి చేరవలెనో అక్కడికే చేరునట్లు చూచుటకు ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికాయందలి అమెరికా అధికారులు జాగ్రత్తవహించి యున్నారు. ఈ అధికారులు తమ పనులను నిర్వహించుచున్న పద్ధతికి మనము అసంతృప్తి జెందవలసిన అవసరము లేదు.

తుంగభద్రప్రాజెక్టు

మలేరియా సర్వే

మదరాసు, జూను 24:—

తుంగభద్రప్రాజెక్టుప్రాంతమున మలేరియా సర్వే జరిపించుటకు మదరాసుప్రభుత్వంవారు నిశ్చయించి, ప్రత్యేకసిబ్బందిని నియమించిరి. వారపుడే పనిప్రారంభించిరి. మూడేండ్లలో పూర్తికాగలదు.

రూ. 1000 బహుమానము

తిరిగిన బహిష్టు

మెట్రో లైఫ్ మాత్రలు, అరిపోయినట్లైనగాని. బాధగా నున్నట్లైనగాని బహిష్టును సక్రమముగా తిరిగి కల్గించును. ఏ కారణముచే నిలిచిపోయినను, యింతకాలమైనను తిరిగి నడిచేసి, ఋతుసంబంధమైన బాధలన్నిటిని పూర్తిగా పోగొట్టును.

నూటికి నూరుపాళ్లు గ్యారంటీగా నయమగును. వెల రూ. 5-8-0. వి. పి. వేరు.

సంతాన నిరోధము

దంపా.:—సుఖకరమైన సంతాన నిరోధౌషధము. రెండు సంవత్సరములకు రూ. 3-12-0, శాశ్వతముగా రు 9-12-0. గుణమీయనిచో డబ్బు గ్యారంటీగా వాపసు చేయబడును. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఈ ఔషధములు ప్రయోజనము లేనివని ఋజువుచేసినవారికి రూ. 1000/—బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Tarn Taran (Punjab),

"అబలా-కల్పమ్" స్త్రీలవ్యాధులకు అత్యుత్తమమైన ఔషధము

ఎటువంటి దీర్ఘమయిన ముట్టుకట్టును: కుసుమవ్యాధులను నివారిస్తుంది. ముట్టుకట్టు నొప్పులకు, గుహ్యాంగములో అప్పుడప్పుడు వచ్చేనొప్పులకు, నడుములలో నొప్పులకు, తలదిమ్ములకు, ఇంకా స్త్రీలు బయటవున్నప్పుడు కలిగే అన్నివ్యాధులకున్నూ దివ్యౌషధము. గర్భస్రావములు కలగకుండా చేస్తుంది. కుసుమవ్యాధిని, నిస్సత్తువనూ, అతిగా బయటఉండడాన్నీ, నీళ్లాడిన తరువాత వచ్చే దౌర్బల్యాన్ని పోగొడుతుంది. వెల:—12 ఔన్సుల సీసా రు. 2—8—0.

బల్లారి యేజంటు: పుల్లసంత్ రామచంద్రయ్యగారు, జమ్మామసీదు వీధి.

మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్. పో. బా. 151, యెస్ప్లనేడ్, మద్రాసు.

పుణ్యము! పురుషార్థము

గోభూమి అయిన మనదేశంలో దుంపనేతులు, డబ్బాపాల వాడుక ఎక్కువై పశుగణం క్షీణించి పోతోంది. పరిశుభ్రము, రుచికరమై వెన్నకాచిన నేతితో, భోజన, ఫలహారాలను సేవించి మీ ఆరోగ్యంతోపాటు, పశుగణశ్రేయం కూడా కాపాడండి.

శ్రీ కృష్ణా లన్చ్‌హోమ్,

మెయిన్ బజారు, ఏలూరు.

బ్రాంచి:—భోజన, ఫలహారశాల,

స్టేషన్‌రోడ్డు, పవరుపేట.

P. S. G. & SONS' CHARITY INDUSTRIAL INSTITUTE,

PEELAMEDU, COIMBATORE.

(Recognized by Government.)

The Institute offers instruction in the following courses:—

DIPLOMA COURSES

Licentiate in Mechanical Engineering (L. M. E.) 5 Years.
Licentiate in Electrical Engineering (L. E. E.) 5 Years.
Licentiate in Printing Technology (L. P. T.) 5 Years.

Only S. S. L. C. eligible candidates are admitted for the above courses.

NON-DIPLOMA COURSES

Weaving and Dyeing ... ... 3 Years.
Printing ... ... 3 Years.
Carpentry and Cabinet Making ... 5 Years.

Applications for admission in the prescribed form should reach the undersigned not later than 30th June, 42.

Further details and application form can be obtained on application to the undersigned:—

Dewan Bahadur P. S. G. RANGASWAMI NAIDU.
Managing Trustee & Correspondent,
P. S. G. & Sons Charity Industrial Institute,
Peelamedu, Coimbatore.

"అక్కడ ఉన్న వ్యక్తి ద్వారానే విన్నాను"

అక్కడ ఉన్నాడా? నిశ్చయ మేనా?

లేనిపోని పుకార్లను వ్యాపింపచేయువద్దు,

అవి, నష్టము, అసౌఖ్యములను కూర్చును.

బుద్ధి లేకుండ వ్యాపింపజేయు

వ్యక్తులమీద ఆధారపడి శత్రువుపీటిని పుట్టించుచున్నారు.

పుకార్లను నమ్మకుడు

జపానును ఎదుర్కొనేందులకు హిందూదేశ యుద్ధప్రయత్నమును తయారు చేయుడు

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.